ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
బుధవారం, 05 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 సంచిక: 63
పేజీలు: 08 వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

**ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం**

ముంబై,మార్చి4(సాక్ష్యం): ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక

మిగతా 2 లో..



## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

**సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ**

నాగర్ కర్నూల్,మార్చి4(సాక్ష్యం): నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి.

మిగతా 2 లో..

# రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులివ్వండి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీకి వినతి

- రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం, మంత్రులు
- రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు
- సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని వినతి
- ధాన్యం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి



హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని

మిగతా 2 లో..

## 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక చర్చ!!**

**ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతకై బిల్లుపై చర్చించే అవకాశం**

**బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సమాలోచనలు**

**రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదం!**



హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనుందని సమాచారం.

మిగతా 2 లో..

# గడువు ముగిసేవరకు ఆగుతారా?

## ప్రభుత్వ వైఖరిపై గర్హించిన సుప్రీంకోర్టు

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ
- నోటీసులు జారీచేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా

న్యూఢిల్లీ,మార్చి4(సాక్ష్యం): మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ వైఖరిపై గర్హించిన సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మార్చ్ 22 వరకూ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తెలంగాణలోని పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టులో జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

మిగతా 2 లో..



## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

**బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు**

**రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం**

న్యూఢిల్లీ,మార్చి4(సాక్ష్యం): అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో

మిగతా 2 లో..

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

**కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసిన బోర్డు**

**మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**సీసీ కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ**

**నిముషం నిబంధన ఎత్తివేత. .5 నిముషాల వరకు అనుమతి**

హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై

మిగతా 2 లో..



# బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

## ఆదిలాబాద్‌లోని సీసీఐని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం

- నమ్మి ఓట్లేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి
- కార్మికుల ఆవేదన, ఆర్తనాదాలు వినిపించడం లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- పార్టీ మారిన వారితో రాజీనామా చేయించండి
- మరోమారు డిమాండ్ చేసిన కేటీఆర్

హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్తనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా

మిగతా 2 లో..



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

- మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు
- జీవో జారీచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం

మిగతా 2 లో..

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్.. ఫైనల్ కు దూసుకెళ్లింది. లీగ్ దశలో అజేయంగా నిలిచిన భారత్.. అదే ఆటతీరుతో కంగారూలను ఇంటిముఖం పట్టించింది. మంగళవారం మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో 4 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (98 బంతుల్లో 84, 5 ఫోర్లు) భారీ అర్ధ సెంచరీతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ఈ మ్యాచ్ లో ఛేజింగ్ లో 8వేల పరుగులను కూడా పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (73) కెప్టెన్ ఇన్నింగ్స్ తో రాణించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీ మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఛేదనను భారత్ 48.1 ఓవర్లలో 6 వికెట్లకు 267 పరుగులు చేసి పూర్తి చేసింది. కోహ్లీతోపాటు మిగతా బ్యాటర్లు కూడా తలో చేయి వేశారు. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ విజేతతో ఫైనల్లో భారత్ తలపడుతుంది. ఫైనల్ కూడా ఇదే వేదికపై జరుగుతుంది. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపాకు రెండు వికెట్లు దక్కాయి. కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్


- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ
- 4 వికెట్ల తేడాతో ఘన విజయం
- అర్ధ శతకంతో రాణించిన కోహ్లి
- ఆసీస్‌ను కంగారెత్తించిన భారత బౌలర్లు



12 లో

## సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం

- నిద్ర మాత్రలు మింగిన కల్పన
- ఆరోగ్య పరిస్థితి విషమం..



హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): దక్షిణాది భాషల్లో ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యకు ప్రయత్నించడం సినీ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. హైదరాబాద్ నిజాంపేటలోని ఓ గేటెడ్ హౌస్ ప్రాంతంలో నివాసముంటున్న ఆమె

మిగతా 2 లో..

## కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

**ముందంజలో ఉన్న బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి**

కరీంనగర్,మార్చి4(సాక్ష్యం): కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇప్పటికి వరకు 3 రౌండ్లలో 63వేల ఓట్లను అధికారులు లెక్కించారు. భాజపా అభ్యర్థి అంజిరెడ్డి ఆధిక్యంలో ఉన్నారు. భాజపా అభ్యర్థికి 23,310 ఓట్లు రాగా.. సమీప కాంగ్రెస్ అభ్యర్థికి 18,812 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 15,880 ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుతం అంజిరెడ్డి 4,498 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇంకా దాదాపు 1,33,000 వేల ఓట్లు లెక్కించాల్సి ఉంది. ఏ అభ్యర్థి అయినా విజయం సాధించాలంటే 1,12,000 ఓట్లు

మిగతా 2 లో..

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవాలు

- రేవంత్ పతనం మొదలయ్యిందన్న లక్ష్మణ్
- టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు బిజెపి అభినందనలు
- ఉపాధ్యాయ సంఘాలకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట సంబరాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో మల్క కొమురయ్యతో పాటు బీజేపీ రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్క కొమురయ్య గెలుపుతో రేవంత్ సర్కార్ పతనానికి నాంది పడ్డట్లు వ్యాఖ్యానించారు. 317 జీవోపై బీజేపీ అలుపెరగని పోరాటం చేసిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మల్క కొమురయ్య మండలిలో వినిపిస్తారని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, ఉపాధ్యాయుల ఆవేదన ప్రభుత్వానికి తీవ్ర ఝలక్ ఇస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందనడానికి నిదర్శనమని కే.లక్ష్మణ్ స్పష్టం



# సంపాదకీయం

## విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు.ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కదుతున్నాయి.ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.

# రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులివ్వండి



మొదటిపేజీ తరువాయి..

విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు.

రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంగళవారం కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.

## 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్.. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరపాలా, బడ్జెట్ సెషన్‌లోనే బిల్లులు ప్రవేశపెట్టాలా అనే విషయంపై కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి హస్తినలో ప్రధానితో సమావేశం, ఏపీతో నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

మొదటిపేజీ తరువాయి..

సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను



కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ప్రజాతీర్పు కోరాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. భారాస నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేయించి ప్రజాతీర్పు కోరాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఫిరాయింపుల గురించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని రాహుల్‌గాంధీకి సూచించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

మొదటిపేజీ తరువాయి..

మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని




చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.

## గడువు ముగిసేవరకు ఆగుతారా?

మొదటిపేజీ తరువాయి..

ప్రతిసారీ రీజనబుల్ టైమ్ కావాలని ప్రభుత్వం కోరుతుండటంతో సుప్రీంకోర్టు మండిపడింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా అని అసహనం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలని ప్రశ్నించింది. ఇంకా ఎంత సమయం కావాలో చెప్పాలని కోరింది. ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్ అనే తీరు



మంచిది కాదని జస్టిస్ బీఆర్ గవాయి చెప్పారు. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం వాదనలు విన్పించారు. ప్రతిసారీ కావాలనే ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ మారారంటూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసి ఏడాది గడిచిందని, ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టులో కూడా విచారణ జరిగిందని వివరించారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రివర్స్ చేసిందన్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చి విధుల నిర్వహణలో విఫలమైనట్లేనన్నారు. సరైన సమయం అంటూ స్పీకర్ కాలయాపన చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు ఆగుతారా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మార్చి 22 వరకు సమాధానం ఇవ్వాలంటూ తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణను మార్చి 25కు వాయిదా వేసింది.

## కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

మొదటిపేజీ తరువాయి..

రావాల్సి ఉంటుంది. ఇదే ట్రెండ్ కొనసాగితే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలే అవకాశం లేదు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

మొదటిపేజీ తరువాయి..



బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ ఫార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే ఫార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

## భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది.




అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెవంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన (ఇ÷ఎ) మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

## సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం

మొదటిపేజీ తరువాయి..

నిద్రమాత్రలు మింగి సూసైడ్ ప్రయత్నం చేశారు. ఇంటి తలుపులు రెండు రోజులుగా తెరవకపోవడంతో ఇరుగు పొరుగు వారు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. పడక గదిలో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను పోలీసులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. కల్పన ఆత్మహత్యాయత్నం కేసు వివరాల్లోకి వెళితే.. సింగర్, డబ్బింగ్ ఆర్టిస్టు కల్పన హైదరాబాద్‌లోని నిజాంపేటలోని వర్టెక్స్ ప్రివిలేజ్ నివాస సముదాయంలో ఉంటున్నారు. అయితే కొద్ది రోజులుగా ఆమె తీవ్ర మనస్తాపం చెంది కలత చెందినట్టు స్నేహితులు, సన్నిహితులు గ్రహించారు. అయితే ముభావంగా ఉంటున్న ఆమె నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకొన్న పోలీసులు ఆమెను వెంటనే స్థానిక హోలిస్టిక్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అపస్మారక స్థితిలోకి జారుకొన్న ఆమెకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, కల్పన భర్త చెన్నైలో ఉండగా



ఆయనకు సమాచారం అందించారు. దాంతో ఆయన వెంటనే హైదరాబాద్‌కు చేరుకొన్నారు. హాస్పిటల్‌లో కల్పనను చూసేందుకు వచ్చిన భర్తను పోలీసులు ముందుగా ఇంటికి తీసుకెళ్లి ప్రాథమిక విచారణ జరిపించారు. అనంతరం అదుపులోకి తీసుకొని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కల్పన సూసైడ్ అటెంప్ట్‌కు దాంపత్య జీవితంలో ఏవైనా కలహాలు, విభేదాలు కారణమయ్యాయా? లేదా ఇంకా ఏదైనా సమస్యలు ఈ పరిస్థితికి దారి తీసేలా చేశాయా? అనేది తెలియాల్సి ఉంది. గతంలో కూడా ఓ ఇంటర్వ్యూలో తనకు ఆత్మహత్య చేసుకోవాలని ఉంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు చేశానని చెప్పిన విషయం మీడియాలో ప్రచారంలో ఉంది.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళుతుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవాలు



మొదటిపేజీ తరువాయి..

చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, పార్టీపై ఎదురు దాడులు చేయడం తగదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తన విజయంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తనపై జరిగిన దుష్ప్రచారాలను తిప్పికొట్టిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. తనను కార్పొరేట్ అభ్యర్థిగా ప్రచారం చేశారని.. కానీ, తాను ఎడ్యుకేషన్ సిస్టమ్ మీద పూర్తి పట్టుదలతో ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. 317 జీవో చాలా దుర్మార్గమైనదని, దానిపై తమ పోరాటం కొనసాగుతుందని మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. విద్యాశాఖలో అనేక సమస్యలు ఉన్నాయని, ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని, దానితో పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. వీలైనంతవరకు ఉపాధ్యాయులతోనే ఉంటానని మల్క కొమురయ్య తెలిపారు. మల్క కొమరయ్యకు కేంద్ర మంత్రి, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త అయిన మల్క కొమరయ్య విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు భాజపా విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు భాజపాను గెలిపించారో.. వాటి సాధనకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో లెక్కింపు కేంద్రం వెలుపల భాజపా అభ్యర్థి మల్క కొమరయ్యను అభినందించారు. ఎమ్మెల్సీగా గెలిపించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై కుట్రలు చేసినా భాజపా అభ్యర్థి విజయం సాధించారన్నారు. ఉపాధ్యాయులకు హ్యాట్సాఫ్ అని చెప్పారు. 317 జీవో కోసం భాజపా చేసిన పోరాటం ఫలితంగా ఈ విజయం దక్కిందన్నారు. భాజపా నాయకులు కార్యకర్తలు గెలుపు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్‌రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంపై అవగాహనలేని సీఎం

### పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదు
### రైతుబీమా పథకానికి ఎగనామం
### గతంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ
### మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి4(సాక్ష్యం): వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతు న్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.


## HDFC బ్యాంక్ లిమిటెడ్,

HDFC BANK

రిజిష్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి-400020
బ్రాంచ్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి హౌస్ నం.51, కస్తూర్బా రోడ్, బెంగళూరు-560001
టెలి: 080-41183000, CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

### డిమాండ్ నోటీస్

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చట్టం)లోని సెక్షన్ 13 (2) ప్రకారం.**

కింద సంతకందారు **HDFC** బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (పూర్వపు **HDFC** లిమిటెడ్, గౌరవనీయమైన NCLT-ముంబై ద్వారా 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన విలీన పథకం ద్వారా HDFC బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది) **(HDFC)** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13 (12) కింద అందించబడిన అధికారాల అమలులో, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేసింది, సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత డిమాండు నోటీసు/లలో పేర్కొన్న మొత్తాలను చెల్లించవలసిందిగా, దిగువ జాబితా చేయబడిన రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(ల)లను కోరడం జరుగుతుంది. దిగువ సంతకందారు, ఈ నోటీసులను పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి (ల) యొక్క చివరిగా తెలిసిన సంబంధిత చిరునామాల ప్రాంగణంలో అతికించారు. పేర్కొన్న నోటీసుల కాపీలు దిగువ సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉన్నాయి మరియు పేర్కొన్న రుణగ్రహీత (లు) / చట్టపరమైన వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి (లు), వారు కోరుకుంటే, ఏదైనా పని దినాన దిగువ సంతకందారు నుండి సంబంధిత కాపీని సాధారణ కార్యాలయ పనివేళల్లో సేకరించవచ్చు.

పైన పేర్కొన్న వాటికి సంబంధించి, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు HDFCకి చెల్లించాలని పేర్కొన్న రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. దిగువన వారి పేర్లలో సూచించబడిన మొత్తాలు, తదుపరి వడ్డీ @ 18% p.a. కాలమ్ (సి)లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు పేర్కొన్న డిమాండ్ నోటీసులలో వివరించినట్లుగా, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రాతలను చదవండి, ఏదైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత(లు). లోన్ తిరిగి చెల్లించాల్సిన సెక్యూరిటీగా, ఈ క్రింది సురక్షిత ఆస్తి(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత(లు) ద్వారా HDFCకి తనఖా పెట్టబడ్డాయి.

సెక్యూర్డ్ అసెట్/లను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(లు) దృష్టిని ఆహ్వానించారు.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు) | మొత్తం చెల్లించాల్సిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు) / స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) |
| 1 | శ్రీ నాగవిశ్వేశ్వర్ బైరేపల్లి (రుణగ్రహీత) PBEL సిటీ, F 1504, F బ్లాక్, పీరంచెరువు, TSPA దగ్గర, రంగారెడ్డి జిల్లా, హైదర్షాకోట్, హైదరాబాద్-ఏపీ, తెలంగాణ 500091 **ఇక్కడ కూడా**: నం. 14/355/1, మారుతి నిలయం ప్యాలెస్ రోడ్, కుప్పం, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ 517425 **ఇక్కడ కూడా**: హెల్త్ అసిస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ **హోదా**: టెస్ట్ లీడ్ **డిపార్ట్‌మెంట్**: టెక్నికల్ **ఎంప్లాయ్ నం.** 1197 నం. 147, 3వ అంతస్తు, ఆంజనేయ టెక్నో పార్క్, కోడిహళ్లి, ఆర్టిలరీ రోడ్ , బెంగళూరు 560008 **ఇక్కడ కూడా**: CGI ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మరియు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ **హోదా**: లీడ్ అనలిస్ట్ **డిపార్ట్‌మెంట్**: SIT **ఎంప్లాయ్ నం.** 205824 2వ అంతస్తు, 3వ బ్లాక్ DLF, సైబర్ సిటీ, APHB కాలనీ, హైదరాబాద్ 500091 **ఇక్కడ కూడా**: ఫ్లాట్-B006, గ్రౌండ్ ఫ్లోర్, సాయి సన్‌షైన్ (గార్డెన్స్), న్యానప్పనహళ్లి, బెగురు హోబ్లి, బెంగళూరు సౌత్ తాలూకా, బెంగళూరు 560 076 | లోన్ A/c No: **1) 607008176** రూ. 25,74,374/- **2) 608704909** రూ. 1,42,724/- & **3) 636992431** రూ. 6,45,308/- ---------------- **31.01.2025 నాటికి మొత్తం అమౌంట్ రూ.33,62,406/ (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల ఆరు మాత్రమే)** | **18.02.2025** ---------------- **N.P.A. Date: (e)** 04.07.2024 | **షెడ్యూల్ - ఎ**: బెంగళూరు జిల్లా, ప్రస్తుత బృహత్ బెంగళూరు మహానగర పాలిక పరిమితులు, బేగూర్ హోబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా, బెంగళూరు దక్షిణ తాలూకా, న్యానప్పనహళ్లి గ్రామంలో వార్డు నెం. 193 ప్రస్తుతం BBMP ఖాతా నెం.611/21/1, (పాత నెం. 604, 606, 609, 610 మరియు 611, మార్చబడిన సర్వే నెం. 21/1లో ప్రత్యేక డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జారీ చేసిన 07/09/2009 నాటి కన్వర్షన్ ఆర్డర్ నెం. ALN(DB) SR 34/35/36/37 /38/2009-10 ద్వారా మార్చబడిన భూమి 38 గుంటలు (41, 380 చదరపు అడుగులు) యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ మరియు సరిహద్దులు: **తూర్పు**: రోడ్డు మరియు ప్రైవేట్ ఆస్తి, **పడమర**: ప్రైవేట్ ఆస్తి, **ఉత్తరం**: ప్రైవేట్ ఆస్తి (ఖాళీ స్థలాలు) మరియు రోడ్డు, **దక్షిణం**: ప్రధాన్ పాలికన్ అపార్ట్‌మెంట్లు మరియు ప్రైవేట్ ఇళ్ళు. **షెడ్యూల్ - బి**: షెడ్యూల్ 'ఎ' ఆస్తిలో ఉన్న భూమిలో 330 చదరపు అడుగుల అవిభక్త వాటా. **షెడ్యూల్ - సి**: షెడ్యూల్ ఎ లో నిర్మించిన "సాయి సన్‌షైన్" అని పిలువబడే భవనంలో, గ్రౌండ్ ఫ్లోర్, బి బ్లాక్‌లోని నం. 006 ఉన్న రెండు బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ 1050 చదరపు అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో కూడిన ఆస్తి (ఇది బాల్కనీలలో ప్రపోర్షనేట్ షేర్, దానికి ఆపాదించబడిన సాధారణ ప్రాంతాలను కలిగి ఉంటుంది) టెర్రస్ ప్రాంతానికి యాక్సెస్, అంటే లిఫ్ట్ రూమ్ మరియు వాటర్ ట్యాంక్ లేదా మరమ్మతులు, కవర్ చేయబడిన స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ స్థలం, విట్రిఫైడ్ ఫ్లోరింగ్, అల్యూమినియం స్లైడింగ్ విండో మరియు సాధారణ కలపతో తయారుచేయబడిన తలుపులు/డోర్ ఫ్రేమ్‌లు. |

*చెల్లింపు మరియు / లేదా రియలైజేషన్ తేదీ వరకు వర్తించే తదుపరి వడ్డీ ఖర్చు, ఖర్చులు మరియు ఛార్జీలతో పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / లీగల్ రిప్రజెంటేటివ్ (లు) పైన పేర్కొన్న విధంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్‌కి** చెల్లింపు చేయడంలో విఫలమైతే, **HDFC బ్యాంక్ లిమిటెడ్** సెక్షన్ 13 (4) ప్రకారం పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి / స్థిరాస్తికి సంబంధించి వ్యయాలు మరియు పర్యవసానాలకు చెప్పబడిన చట్టం మరియు వర్తించే నియమాలు పూర్తిగా పేర్కొన్న రుణగ్రహీత (లు) / చట్టపరమైన వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి(ల) బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**HDFC బ్యాంక్ లిమిటెడ్** ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / లీగల్ రిప్రజెంటేటివ్ (లు) పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి / స్థిరాస్తిని విక్రయించడం, లీజు ద్వారా లేదా బదిలీ చేయడానికి పేర్కొన్న చట్టం ప్రకారం నిషేధించబడ్డారు. చట్టం లేదా దాని కింద రూపొందించబడిన నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం కింద అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యత వహిస్తాడు.

**తేది: 05.03.2025**
**ప్రదేశం: హైదరాబాద్/ఆంధ్రప్రదేశ్**

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కొరకు**
**సం/- అధీకృత అధికారి**



## CSB Bank — PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

CSB Bank Trusted Heritage Smart Future

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 17th March 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 03/03/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **HYDERABAD** | | | | |
| 1 | K Ashwin Kumar | 7729494 | 006 | 16,16,322.00 | 334.00 |
| 2 | Mohd Abdul Gafoor | 7325305 | 002 | 2,06,363.67 | 49.70 |
| 3 | Nakkala Ravi | 3492866 | 003 | 24,62,895.53 | 490.70 |
| 4 | Suresh Kumar Jain | 3493231 | 049 | 1,64,39,132.74 | 3,274.50 |
| 5 | Tingirikari Sreenivasa Rao | 4154971 | 002 | 3,89,635.44 | 81.30 |
| | **SECUNDERABAD** | | | | |
| 6 | Anju Sirvi | 8107743 | 016 | 20,66,340.99 | 431.40 |
| 7 | Kondapuram Satyanarayana | 3896423 | 002 | 5,06,455.05 | 102.70 |
| 8 | M M Suraj Kumar | 8129947 | 001 | 1,43,387.12 | 25.00 |
| | **KUKATPALLY** | | | | |
| 9 | Allu Indira | 7525281 | 003 | 27,27,223.30 | 544.90 |
| 10 | Archanapally Pavan Kumar | 8111172 | 004 | 10,33,370.73 | 214.10 |
| 11 | Bellam Ranga Babu | 3387669 | 001 | 5,04,315.05 | 106.00 |
| 12 | Bharathi Patel | 19741 | 001 | 9,14,064.91 | 217.00 |
| 13 | Chava Ravi | 3830634 | 003 | 11,52,440.38 | 231.40 |
| 14 | Gangapathruni Srinivasa Rao | 3912936 | 003 | 6,91,370.99 | 144.80 |
| 15 | Gurram Lakshmi | 3160181 | 002 | 16,15,974.42 | 408.04 |
| 16 | Kammela Nagaraju | 3340023 | 008 | 26,12,780.16 | 565.30 |
| 17 | Koneru Srikanth | 3685116 | 001 | 28,65,129.91 | 583.40 |
| 18 | Kukaram Chowdhary | 3008702 | 132 | 1,60,50,727.47 | 3,447.80 |
| 19 | Kurelli Kartheek Reddy | 4323110 | 001 | 3,00,867.47 | 61.50 |
| 20 | Mukesh Prajapath | 3976518 | 298 | 1,94,64,004.96 | 4,131.30 |
| 21 | Nathuram Choudhary | 3863449 | 255 | 2,65,33,032.91 | |
| 22 | Pettugadu Sahadeva | 4122128 | 003 | 2,29,093.79 | 48.50 |
| 23 | Pothuraju Durga Prasad | 2686162 | 003 | 3,65,874.06 | 78.40 |
| 24 | S Surender Choudary | 2744392 | 396 | 2,88,99,621.04 | 6,214.70 |
| 25 | Sachin Choudhary | 7059380 | 137 | 1,01,78,928.69 | 2,360.40 |
| 26 | Shaik Nagur Vali | 2846591 | 001 | 6,38,980.10 | 140.90 |
| 27 | Surendra Kumar | 3947921 | 146 | 90,46,720.35 | 1,891.50 |
| 28 | Vanaparthi Santosh Kumar | 4591466 | 001 | 1,06,602.85 | 21.30 |
| 29 | Veera Vaniri | 4104696 | 004 | 5,07,548.50 | 109.20 |
| | **A S RAO NAGAR** | | | | |
| 30 | Akula Pruthviraj | 7972202 | 001 | 6,16,830.66 | 119.30 |
| 31 | Cholleti Papi Reddy | 7505239 | 001 | 8,93,791.71 | 167.70 |
| 32 | Devarapalli Narasimha Reddy | 7697848 | 001 | 1,95,351.89 | 34.30 |
| 33 | Devulapalli Padmaja | 7790744 | 001 | 4,92,524.67 | 101.00 |
| 34 | K Gautam Chand | 7290500 | 152 | 1,03,33,195.12 | 2,061.41 |
| 35 | N Bhupesh Sagar | 7614018 | 001 | 6,19,720.02 | 104.40 |
| 36 | Potham Setty Srinivasulu | 7780256 | 001 | 25,90,245.11 | 455.30 |
| 37 | Potham Setty Vani | 7781412 | 001 | 26,52,203.53 | 466.30 |
| 38 | Potham Setty Varun Sai | 8130071 | 001 | 19,60,010.36 | 344.60 |
| 39 | Vemula Krishnaiah | 4555200 | 004 | 16,33,427.87 | 323.40 |
| | **UPPAL** | | | | |
| 40 | B Chandra Sekhar | 7317515 | 002 | 4,59,232.34 | 78.30 |
| 41 | Donga Sirisha | 7793124 | 001 | 2,53,958.90 | 60.70 |
| 42 | Dosawada Rahul | 4142686 | 004 | 7,54,044.51 | 130.10 |
| 43 | Pailla Ravinder Reddy | 4376156 | 002 | 6,10,479.28 | 108.30 |
| 44 | Polepally Venkateshwarlu | 7736916 | 001 | 10,41,357.86 | 180.40 |
| 45 | Samudrala Santhosh Kumar | 7622633 | 002 | 7,64,943.17 | 136.00 |
| 46 | Sravan Samudrala | 7600016 | 003 | 17,77,673.13 | 345.10 |
| 47 | T Pramod Kumar | 7660206 | 001 | 2,50,560.25 | 45.60 |
| | **WARRANGAL** | | | | |
| 48 | Aruri Aruna | 4940512 | 001 | 1,14,134.15 | 20.40 |
| 49 | Ashok Babu Emmadi | 4947784 | 001 | 1,08,191.99 | 19.00 |
| 50 | Badavath Pradeep Kumar | 4948240 | 001 | 2,53,644.59 | 46.60 |
| 51 | Bandaru Charan | 7853627 | 001 | 5,68,386.07 | 100.00 |
| 52 | Banoth Sathish | 4939946 | 001 | 2,35,604.11 | 41.50 |
| 53 | Bashaboina Raju | 4344277 | 001 | 3,73,520.58 | 68.30 |
| 54 | Beeram Srilatha | 7461366 | 001 | 7,83,197.42 | 138.00 |
| 55 | Bijili Nikhil | 4304239 | 003 | 11,28,657.07 | 200.40 |
| 56 | Borigam Bhaskar | 4939093 | 001 | 2,33,608.07 | 41.60 |
| 57 | Dasari Kavitha | 4945173 | 001 | 2,33,229.33 | 42.30 |
| 58 | Emmadi Madhavi | 5043875 | 002 | 9,05,084.19 | 167.80 |
| 59 | Gajavelli Sarojana | 8121550 | 001 | 1,49,166.49 | 29.90 |
| 60 | Gopu Bhagya Laxmi | 8137399 | 001 | 2,49,129.48 | 44.20 |
| 61 | Govindu Bhavani | 8138870 | 002 | 10,84,409.34 | 202.60 |
| 62 | Guguloth Ravinder | 8112507 | 001 | 3,25,900.31 | 57.90 |
| 63 | Gundarapu Venkateshwar Rao | 8137412 | 001 | 15,26,495.12 | 268.10 |
| 64 | Imran Khan | 7489030 | 001 | 2,23,306.45 | 45.80 |
| 65 | Iytha Shiva Raj | 4939932 | 001 | 1,17,421.21 | 21.10 |
| 66 | Janagam Saritha | 7911909 | 002 | 6,40,212.76 | 118.60 |
| 67 | Keshireddy Amarender Reddy | 8107726 | 004 | 20,76,491.95 | 365.40 |
| 68 | Kolugoori Shailaja Reddy | 7670573 | 003 | 11,02,089.42 | 210.30 |
| 69 | Koppula Yugendar | 7568402 | 003 | 4,43,966.77 | 91.40 |
| 70 | Legala Kiran | 4529997 | 001 | 1,27,909.39 | 25.60 |
| 71 | Manda Ashwini | 4765884 | 002 | 2,96,929.79 | 54.90 |
| 72 | Mohammad Shameem | 7885763 | 002 | 3,55,849.67 | 67.10 |
| 73 | Mohammed Jabbar Ali | 4941801 | 002 | 2,83,371.22 | 52.10 |
| 74 | Muppidi Karthik | 4941072 | 001 | 1,63,931.37 | 30.30 |
| 75 | Narlagiri Ravinder | 4535507 | 001 | 3,08,949.92 | 54.80 |
| 76 | Nemalipuri Saradha | 7459040 | 003 | 6,05,679.33 | 115.00 |
| 77 | Nuthanakanti Ramesh | 8129985 | 001 | 2,20,299.52 | 41.10 |
| 78 | Prakash Reddy Mannem | 4944284 | 001 | 6,40,356.19 | 111.30 |
| 79 | Racharla Sai Babu | 7406240 | 001 | 1,29,959.42 | 24.10 |
| 80 | Rajitha K | 7634876 | 002 | 4,29,869.39 | 88.60 |
| 81 | Ramagiri Manoj Teja | 4941332 | 001 | 2,65,761.85 | 46.80 |
| 82 | Ramidi Ramesh | 4944008 | 001 | 1,12,778.10 | 20.00 |
| 83 | Samudrala Muralidhar | 4306015 | 001 | 1,98,146.24 | 35.50 |
| 84 | Sangaraboina Divya | 7455841 | 004 | 4,43,914.08 | 86.90 |
| 85 | Syed Afzal Pasha | 8117707 | 004 | 15,34,534.47 | 288.10 |
| 86 | Taduri Kiran Kumar | 4940108 | 001 | 1,62,965.32 | 29.30 |
| 87 | Tati Srinivas | 7630701 | 001 | 4,65,880.54 | 91.20 |
| 88 | Thirupathaiah Pathipaka | 4944348 | 001 | 2,27,338.94 | 40.00 |
| 89 | Usha Rani Pasham | 4951602 | 001 | 1,31,560.58 | 24.50 |
| 90 | Vanga Sumalatha | 7873549 | 001 | 5,46,029.86 | 97.10 |
| | **S R NAGAR** | | | | |
| 91 | Banne Laxmi Narayana | 7748346 | 001 | 8,25,461.30 | 144.80 |
| 92 | Chidipothu Subbarao | 7340373 | 001 | 1,31,567.50 | 26.50 |
| 93 | Giddaluru Vinod Kumar Achari | 8134218 | 001 | 4,29,037.00 | 74.50 |
| 94 | Gundesha Vijay Singh | 7547507 | 002 | 16,79,333.12 | 374.60 |
| 95 | Mitta Gopala Krishna Murthy | 4559038 | 001 | 2,39,164.00 | 42.00 |
| 96 | Mohammad Majeed Mustafa | 8141955 | 004 | 28,01,264.52 | 559.90 |
| 97 | Mohammed Abubakar Farooque | 8143387 | 001 | 8,39,911.00 | 150.00 |
| | **PRAGATHI NAGAR** | | | | |
| 98 | Kag Annaram Sirvi | 7985583 | 055 | 44,39,378.45 | 939.80 |
| 99 | Kondamuri Srinivasa Rao | 7760072 | 002 | 7,85,973.40 | 182.10 |
| 100 | Kunapareddy Sai Lakshmi | 4663590 | 001 | 1,80,615.07 | 39.30 |
| 101 | Maloth Anil Kumar | 4745899 | 002 | 1,66,560.12 | 29.10 |
| 102 | Manne Mallikarjuna | 7673417 | 003 | 5,16,480.80 | 98.30 |
| | **STATION GANPUR** | | | | |
| 103 | Alugoju Chiranjeevi | 4818888 | 001 | 92,085.47 | 18.50 |
| 104 | Ashok Changal | 7585832 | 009 | 5,69,853.48 | 125.30 |
| 105 | Battini Bhaskar | 4802073 | 001 | 18,801.09 | 5.00 |
| 106 | Devada Bhawarlal | 4493997 | 070 | 32,29,423.09 | 705.10 |
| 107 | Edunuri Sandhya | 7848870 | 002 | 6,98,180.97 | 120.30 |
| 108 | Gaddam Mahesh | 8106762 | 001 | 1,32,993.67 | 23.40 |
| 109 | Gannu Karthik | 4775443 | 002 | 3,13,062.70 | 58.20 |
| 110 | Gattu Narender | 7581404 | 006 | 8,45,920.88 | 167.00 |
| 111 | Guguloth Aravind | 7957916 | 005 | 6,83,891.88 | 118.80 |
| 112 | Kalva Srikesh | 7858432 | 003 | 8,36,139.01 | 147.40 |
| 113 | Kathula Komala | 4675585 | 001 | 37,364.15 | 7.50 |
| 114 | Kolipaka Samraj | 8117882 | 001 | 1,64,184.70 | 29.00 |
| 115 | Maraboina Dileep | 4669630 | 004 | 3,01,938.61 | 61.90 |
| 116 | Motam Raju | 4945207 | 001 | 1,20,232.27 | 20.80 |
| 117 | Munigela Someshwar | 4572923 | 002 | 2,68,381.12 | 65.00 |
| 118 | Nuthanaganti Sai Rajesh | 4801412 | 001 | 1,21,889.34 | 21.50 |
| 119 | Pasaragonda Rajashekar | 4816826 | 001 | 1,14,655.58 | 20.00 |
| 120 | Pathipaka Sravani | 7996739 | 003 | 4,05,776.00 | 73.10 |
| 121 | Pavan Yadgiri Bashaboina | 4780035 | 001 | 1,17,720.70 | 20.70 |
| 122 | Peddy Shivani | 7850707 | 001 | 3,52,696.00 | 71.80 |
| 123 | Pittala Bhupathi | 4630621 | 001 | 1,94,735.22 | 44.80 |
| 124 | Prakash Chand | 7574674 | 134 | 71,25,476.71 | 1,588.85 |
| 125 | R R Sharath | 7659193 | 001 | 1,95,582.78 | 34.50 |
| 126 | Rajitha Vasikarla | 4936724 | 001 | 1,09,966.42 | 19.30 |
| 127 | Rakkireddy Radhika | 7875425 | 002 | 6,54,023.38 | 118.20 |
| 128 | Shaga Chandu | 8136974 | 002 | 3,18,842.26 | 59.20 |
| 129 | Singapuram Surendar | 7756475 | 001 | 1,39,210.38 | 24.50 |
| 130 | Thallapally Shekhar | 7552789 | 002 | 3,38,188.52 | 60.50 |
| 131 | Thatikonda Kavya | 4948968 | 001 | 1,46,026.14 | 25.40 |
| 132 | Vanga Venkatesh | 4940616 | 001 | 2,68,636.26 | 48.20 |
| | **ASWARAOPETA** | | | | |
| 133 | Boddapati Swapna | 8115145 | 002 | 2,50,666.33 | 45.60 |
| 134 | Chowdary Satyavathi | 7782072 | 003 | 5,75,869.60 | 106.70 |
| 135 | Deyyala Davidu | 4788376 | 001 | 1,27,091.21 | 22.80 |
| 136 | Gali Udayaraghavendra | 7726548 | 002 | 1,65,253.85 | 30.50 |
| 137 | Inti Swarupa | 7706737 | 003 | 6,95,278.48 | 122.00 |
| 138 | Kaaram Devaraju | 4805993 | 001 | 2,05,420.54 | 35.60 |
| 139 | Kancharla Vikas | 7739577 | 004 | 14,50,871.03 | 286.70 |
| 140 | Kanumuri Radhakrishna | 7859401 | 005 | 5,14,127.81 | 90.80 |
| 141 | Karnati Balakrishna | 8116466 | 006 | 5,41,522.52 | 94.80 |
| 142 | Mareena Vijaya Karna | 7722805 | 001 | 32,303.87 | 5.80 |
| 143 | Mohamad Rajak | 7753073 | 001 | 89,958.20 | 15.80 |
| 144 | Nandikonda Hari Prasad | 8131346 | 001 | 2,23,151.70 | 39.30 |
| 145 | Nethula Venkateswararao | 7774506 | 001 | 1,64,904.17 | 29.20 |
| 146 | Rankireddy Trimurtulu | 4795606 | 001 | 2,39,464.80 | 42.30 |
| 147 | Shaik Enthiyaz Pasha | 4815687 | 002 | 2,35,248.19 | 41.40 |
| 148 | Srineela Mahesh | 8126920 | 001 | 1,82,306.61 | 33.30 |
| 149 | Tandra Arjun Singh | 4819008 | 002 | 1,99,111.90 | 49.00 |
| 150 | Thandra Sathwik | 4729487 | 001 | 1,02,711.83 | 18.50 |
| | **SHAMSHABAD** | | | | |
| 151 | Gorige Shiva Goud | 4729383 | 001 | 75,106.86 | 15.20 |
| 152 | Nirati Harish | 7736889 | 001 | 6,58,059.41 | 131.80 |
| 153 | Pasham Dhan Raj | 7720626 | 003 | 10,01,592.49 | 173.20 |
| 154 | Rapolu Mahesh | 4806090 | 002 | 1,81,825.25 | 31.70 |
| 155 | Veeri Uma Devi | 4692756 | 001 | 2,17,358.51 | 38.15 |
| 156 | Veeri Venkat Ramaiah | 4617462 | 001 | 90,224.32 | 15.90 |
| 157 | Yadagiri Ashok | 4669545 | 001 | 1,24,815.17 | 22.00 |
| | **KARIMNAGAR** | | | | |
| 158 | Bonala Ashok Kumar | 7729140 | 002 | 3,19,695.01 | 57.30 |
| 159 | Eshwaroju Bhaskarachary | 7755901 | 002 | 3,03,153.53 | 52.00 |
| 160 | Jakkula Jamuna | 8121901 | 002 | 2,69,798.65 | 46.90 |
| 161 | Jeripothula Mahesh | 7873738 | 001 | 1,48,839.78 | 25.80 |
| 162 | Kankati Roopa | 7857734 | 002 | 4,56,060.43 | 81.40 |
| 163 | Kola Chandu | 7840990 | 001 | 1,48,979.27 | 26.20 |
| 164 | Sattineni Venkateshwarlu | 7828788 | 001 | 6,65,916.53 | 115.60 |
| 165 | Thammishetti Saiteja | 7827631 | 002 | 3,55,704.34 | 61.60 |
| | **JANGAON** | | | | |
| 166 | Arantkar Vikas | 4804932 | 002 | 1,61,519.14 | 29.00 |
| 167 | Bommakanti Rangamma | 8106526 | 002 | 4,39,216.87 | 73.80 |
| 168 | Botla Shiva Shankar | 4781244 | 001 | 2,55,812.05 | 43.30 |
| 169 | Chintha Ghadapaka Vinay Kumar | 4938611 | 003 | 2,12,591.48 | 37.40 |
| 170 | Chinthakindi Somanarayana | 4800725 | 001 | 1,11,332.33 | 19.60 |
| 171 | Chinthala Raju | 7715666 | 002 | 3,49,505.35 | 61.40 |
| 172 | Gunnala Narsaiah | 7782622 | 001 | 1,93,668.89 | 34.00 |
| 173 | Narra Raju Reddy | 7882290 | 003 | 5,35,307.55 | 94.30 |
| 174 | Pidugu Ramadevi | 4952291 | 002 | 3,75,195.41 | 66.00 |
| 175 | Pilli Ramesh | 4947599 | 001 | 1,62,710.92 | 28.20 |
| 176 | Salendra Anil Kumar | 4800218 | 003 | 5,07,642.56 | 89.00 |
| 177 | Shaganti Venkatesh | 4941033 | 001 | 1,56,108.93 | 27.50 |
| 178 | Sirikonda Mahesh | 8130091 | 001 | 6,44,304.78 | 112.50 |
| 179 | Sudala Jyothi | 7880578 | 001 | 6,43,311.90 | 113.20 |
| 180 | Tekulapally Ramanjaneyulu | 7908412 | 003 | 24,83,114.52 | 465.70 |
| 181 | Vadicherla Prem | 4814543 | 001 | 1,44,210.37 | 25.00 |
| | **MULUGU** | | | | |
| 182 | Aadepu Sandhya | 4860655 | 003 | 1,65,604.06 | 32.31 |
| 183 | Baikani Madhu | 7751935 | 002 | 4,65,702.66 | 80.25 |
| 184 | Guvva Hemalatha | 8126804 | 001 | 3,22,918.05 | 67.32 |
| 185 | Mahammad Ameer Sohel | 4949530 | 001 | 1,34,321.01 | 25.51 |
| 186 | Thota Kiran | 4947188 | 002 | 1,80,319.72 | 33.32 |
| | **ETURUNAGARAM** | | | | |
| 187 | Alam Ashmitha | 4943500 | 001 | 1,09,459.92 | 19.60 |
| 188 | Alam Parvathi | 4941795 | 001 | 1,34,840.83 | 23.70 |
| 189 | Bathula Venkat Mahendra Nath | 7866185 | 004 | 6,13,052.06 | 108.50 |
| 190 | Bole Lakshmanarao | 8110919 | 001 | 1,31,686.53 | 23.10 |
| 191 | Charpa Munaiah | 4671127 | 001 | 1,19,544.79 | 24.00 |
| 192 | Chinthala Nagaraju | 4835967 | 002 | 2,08,749.30 | 57.20 |
| 193 | Chinthala Nagarani | 4949465 | 001 | 1,42,819.14 | 25.00 |
| 194 | Dongiri Ramaiah | 4926154 | 002 | 3,74,145.89 | 63.80 |
| 195 | Durgam Padm | 4946389 | 001 | 1,14,708.11 | 20.00 |
| 196 | Durgam Rajesh | 4948706 | 002 | 1,67,908.48 | 29.60 |
| 197 | Janagam Idakka | 4800974 | 001 | 3,02,639.98 | 57.50 |
| 198 | Katari Ashok Chandra | 4752668 | 001 | 25,773.30 | 5.40 |
| 199 | Kokkerekkala Sammaiah | 4939927 | 001 | 1,13,921.91 | 20.00 |
| 200 | Kudumula Sammaiah | 4763336 | 001 | 95,966.04 | 19.80 |
| 201 | Marikala Venkatesh | 4941712 | 001 | 1,60,376.04 | 28.20 |
| 202 | Polam Nagaraju | 4749656 | 001 | 1,45,230.46 | 25.50 |
| 203 | Sayyad Apsar Pasha | 7815357 | 002 | 3,18,087.24 | 56.30 |
| | **BHUPALAPALLY** | | | | |
| 204 | Boini Mallaiah | 4762134 | 001 | 1,08,035.45 | 19.00 |
| 205 | Boppa Anjaiah | 4758665 | 001 | 99,152.87 | 17.40 |
| 206 | Chinthanippula Ravi | 4809362 | 001 | 5,13,159.18 | 89.90 |
| 207 | Dasyapu Thirupathi | 7828035 | 001 | 2,58,207.26 | 45.30 |
| 208 | Era Satheesh | 4795023 | 001 | 1,38,299.31 | 23.90 |
| 209 | Gone Mahender | 7759200 | 003 | 14,72,143.14 | 255.70 |
| 210 | Janagam Srinivas | 7848499 | 001 | 5,34,731.91 | 105.00 |
| 211 | Kakkerla Anusha | 4941769 | 001 | 1,91,661.71 | 33.70 |
| 212 | Katakam Mahesh | 7888219 | 003 | 6,94,148.22 | 120.50 |
| 213 | Kondagorla Rajabapu | 4939102 | 001 | 1,41,578.78 | 26.30 |
| 214 | Kura Yugendhar | 4761618 | 001 | 1,31,916.76 | 23.10 |
| 215 | Manchikatla Kumaraswamy | 7775055 | 001 | 4,04,690.52 | 76.00 |
| 216 | Mohammed Raheem Pasha | 4945821 | 001 | 1,50,179.80 | 26.00 |
| 217 | Mothe Vamshi | 8116517 | 002 | 4,50,388.78 | 79.20 |
| 218 | Nuneti Uday | 4859050 | 001 | 2,19,298.50 | 38.00 |
| 219 | Samala Samudra | 4894734 | 001 | 1,24,588.14 | 21.90 |
| 220 | Thodeti Bhavani | 4849103 | 002 | 4,20,686.48 | 85.60 |
| 221 | Upputla Venkatesh | 4950693 | 001 | 1,25,441.70 | 22.00 |
| | **LAXMIDEVIPALLI** | | | | |
| 222 | Ajmeera Suresh | 8126759 | 002 | 2,72,110.05 | 46.50 |
| 223 | Dodda Satyanarayana | 4923671 | 001 | 87,927.10 | 15.40 |
| 224 | Donepalli Venugopal | 7974424 | 005 | 6,94,870.38 | 120.90 |
| 225 | Eesam Rajeswara Rao | 7986428 | 003 | 3,42,443.47 | 59.70 |
| 226 | Kallepally Chandrasekhar Rao | 4697824 | 001 | 1,64,569.63 | 28.50 |
| 227 | Kiran Kumar Anumalla | 7803136 | 002 | 12,97,880.16 | 227.10 |
| 228 | Korsa Venkat | 7982933 | 002 | 4,10,781.14 | 71.20 |
| 229 | Kotha Shiva Rama Krishna | 8124494 | 001 | 5,80,586.95 | 101.40 |
| 230 | Mamidi Kavitha | 4762756 | 003 | 4,08,812.77 | 70.60 |
| 231 | Mididoddi Sampath Kumar | 7944959 | 006 | 9,02,442.26 | 160.60 |
| 232 | Shaik Bajibaba | 4938992 | 001 | 1,07,750.99 | 18.90 |
| 233 | Shaik Lal Bee | 7781006 | 002 | 4,22,614.44 | 74.20 |
| 234 | Valaparla Ankush | 4791467 | 001 | 1,71,926.86 | 30.10 |
| | **MANUGURU** | | | | |
| 235 | Batta Bala Krishna | 4947403 | 001 | 1,41,405.58 | 24.50 |
| 236 | Beerelli Bharathi | 4797311 | 003 | 2,32,149.40 | 41.70 |
| 237 | Boda Ramya | 4940551 | 001 | 97,660.49 | 17.20 |
| 238 | Charpa Raju | 4810680 | 001 | 1,84,158.73 | 38.10 |
| 239 | Desaboina Sandhyarani | 7874184 | 001 | 2,69,013.72 | 49.50 |
| 240 | Godugunuri Nagarjuna Reddy | 4784121 | 002 | 3,82,623.10 | 65.80 |
| 241 | Komaram Prashanth | 4875672 | 002 | 3,64,512.37 | 62.10 |
| 242 | Konderu Saresh Kumar | 4951423 | 001 | 3,04,451.64 | 53.50 |
| 243 | Manchana Venkateswara Rao | 8135204 | 001 | 3,66,090.11 | 63.60 |
| 244 | Mohammed Fayaz | 4953168 | 001 | 1,63,478.15 | 28.80 |
| 245 | Munigala Nagaraju | 7997482 | 004 | 6,36,001.31 | 112.10 |
| 246 | Munigala Shivapadhma | 4940752 | 002 | 2,02,788.04 | 43.00 |
| 247 | Munigela Nageswara Rao | 4946439 | 001 | 1,40,426.56 | 24.30 |
| 248 | Munigela Venkata Ramana | 4945852 | 001 | 1,81,482.56 | 31.50 |
| 249 | Nanduri Siva Pattabhi | 4693696 | 004 | 8,55,736.11 | 149.50 |
| 250 | Sadanala Prabhakar | 4829977 | 003 | 4,45,533.74 | 77.10 |
| 251 | Thipparthi Veera Chary | 7859393 | 002 | 6,70,673.20 | 117.70 |
| 252 | Thotamalla Gurumurthy | 4941782 | 001 | 1,09,476.80 | 19.30 |
| 253 | Uppala Swaroopa | 4939948 | 003 | 2,32,932.83 | 40.80 |
| 254 | Uppatla Ravi Kumar | 4897189 | 002 | 2,89,419.01 | 50.10 |
| | **KARAKAGUDEM** | | | | |
| 255 | Boda Nagaraju | 8137717 | 001 | 1,09,040.92 | 19.50 |
| | **CHANDRUGONDA** | | | | |
| 256 | Azmeera Ramesh | 8118907 | 001 | 1,21,403.15 | 21.50 |
| 257 | Banoth Amala | 8105267 | 004 | 6,71,329.23 | 121.11 |
| 258 | Chevula Rani | 8140751 | 001 | 4,51,784.28 | 79.30 |
| 259 | Gaddala Vijay | 4824022 | 004 | 4,71,510.79 | 82.50 |
| 260 | Guguloth Balaji | 7978040 | 001 | 3,20,163.62 | 54.60 |
| 261 | Guguloth Vinod Kumar | 8122377 | 001 | 2,68,682.47 | 46.80 |
| 262 | Gugulothu Jagadeesh | 7879413 | 001 | 4,21,820.07 | 73.60 |
| 263 | Pendyala Thirumala Rao | 8131102 | 003 | 3,13,620.67 | 54.80 |
| | **TEKULAPALLI** | | | | |
| 264 | Banoth Veeranna | 7768547 | 004 | 5,24,773.72 | 109.73 |
| 265 | Burugula Vanitha | 7822045 | 001 | 1,63,721.70 | 29.40 |
| 266 | Dharavath Dev Singh | 4736314 | 002 | 1,54,436.06 | 31.59 |
| 267 | Mallisetti Upendar | 4949568 | 001 | 1,01,281.54 | 19.80 |
| 268 | Maloth Anil Kumar | 4745899 | 001 | 2,56,306.50 | 45.00 |
| 269 | Maloth Shobhan | 7878163 | 003 | 3,84,133.61 | 70.00 |
| 270 | Moodu Shobhan | 7867996 | 003 | 5,27,665.61 | 100.60 |
| | **MULAKALAPALLI** | | | | |
| 271 | Devalla Biksham | 4775363 | 002 | 1,62,186.61 | 28.90 |
| 272 | Godla Rangarao | 4794879 | 001 | 2,66,401.63 | 47.10 |
| 273 | Gummmadi Sathish | 8131048 | 001 | 1,43,507.65 | 27.10 |
| 274 | Kaaram Devaraju | 4805993 | 001 | 26,098.73 | 4.80 |
| 275 | Kandhukuri Laxman Rao | 4804762 | 002 | 1,63,104.13 | 28.40 |
| 276 | Miriyala Ramesh Kumar | 8113099 | 002 | 4,21,845.51 | 75.20 |
| 277 | Muripiti Sandya | 4938931 | 001 | 97,765.49 | 17.20 |
| 278 | Payam Ratnakumari | 4811067 | 002 | 3,16,608.45 | 56.40 |
| 279 | Sagaboyina Ramakrishna Babu | 4776607 | 003 | 2,50,016.31 | 44.30 |
| 280 | Shaik Khaja Pasha | 8143119 | 001 | 3,49,448.75 | 61.40 |
| | **JULURUPADU** | | | | |
| 281 | Banoth Rama Krishna | 8116516 | 001 | 2,25,373.89 | 40.06 |
| 282 | Banoth Suman | 4936665 | 002 | 3,63,324.33 | 62.40 |
| 283 | Dharavath Kiru | 4947216 | 001 | 2,15,701.14 | 37.77 |
| 284 | Dharavath Ramesh | 8131163 | 001 | 1,61,849.08 | 28.09 |
| 285 | Erpa Adi Laxmi | 4804379 | 001 | 1,04,469.78 | 18.48 |
| 286 | Guguloth Bhaggu | 4942216 | 002 | 2,21,819.61 | 41.17 |
| | **SOMAJIGUDA** | | | | |
| 287 | Kandukuri Siva Murthy | 4772654 | 002 | 2,93,696.03 | 55.67 |
| 288 | Karra Thirumal Reddy | 7615209 | 001 | 3,59,756.71 | 63.20 |
| 289 | Konduri Sainath | 4940009 | 002 | 7,23,537.00 | 126.30 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in.

**Telangana | 05.03.2025** **Sd/- Authorized Officer, CSB Bank**



### బహిరంగ ప్రకటన

**ఆధార్ భారత్ కాంగ్రెస్ జనతా పార్టీ** పేరుతో ఒక రాజకీయ పార్టీని నమోదు చేయాలని ప్రతిపాదించబడిందని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. పార్టీ కార్యాలయం **గ్రామం & పోస్ట్ - తెలుగురాయపురం, మండలం-కలువోయ, జిల్లా -శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524343** వద్ద ఉంది. ఈ పార్టీ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29A కింద రాజకీయ పార్టీగా నమోదు కోసం భారత ఎన్నికల సంఘం న్యూఢిల్లీ కి దరఖాస్తును సమర్పించింది. - పార్టీ ఆఫీస్ బేరర్ల పేర్లు/చిరునామా ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

**అధ్యక్షుడు:-** ప్రకాశం వెన్నెలకంటి, తెలుగురాయపురం, కలువోయ నివాసి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524343.

**ప్రధాన కార్యదర్శి:-** సాయి గాయత్రి రెడ్డి రాపూరు, 2-131 నివాసి, పడమటి వీడి, తెలుగురాయపురం, కలువోయ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524343.

**కోశాధికారి:-** గిరిజా రాపూరు, 2-131 నివాసి, పడమటి వీడి, తెలుగురాయపురం, కలువోయ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524343.

ఆధార్ భారత్ కాంగ్రెస్ జనతా పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే వారు తమ అభ్యంతరాన్ని కారణాలతో సెక్రటరీ (రాజకీయ పార్టీ), ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా, నిర్వాంచన్ సదన్, అశోక రోడ్డు న్యూఢిల్లీ-110001 నోటీసు ప్రచురణ నుండి 30 రోజుల్లోపు పంపవచ్చు.



### యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (CIN: L65110GJ1993PLC020769)

స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్, కార్పొరేట్ ఆఫీస్, "యాక్సిస్ హౌస్", సి-2, 7వ అంతస్తు, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400025.
మొబైల్:- +91-9776685888, www.axisbank.com

#### చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 (2) నిబంధనతో చదవబడినఅండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002కింద చరాస్తులు/ఆస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు అంటే **శ్రీ చావ సురేష్ బాబు, శ్రీమతి పి.చంద్రకళ, శ్రీ. విజయేందర్ రెడ్డి, జి. హరిహర రావు, ఎస్. సురేంద్ర, ఎస్. పాపయ్య, రవి కైలాస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రాండ్యూర్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బడావో హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, పారా హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రెబ్బీ హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ట్రాన్స్‌నేషనల్ వెంచర్ లిమిటెడ్ మరియు M/s. కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్** క్రింద వివరించిన చరాస్తులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ అంటే సెక్యూర్డ్ క్రెడిటర్ కు హైపోథెకేటెడ్/చార్జ్ చేయడం జరిగింది. దీనిని 24.03.2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** మరియు **"నో రికోర్స్ బేస్"** వాటిపై విక్రయించబడతాయి. **07.09.2018 నాటికి రూ. 650,96,55,537/- (రూపాయలు ఆరు వందల యాభై కోట్ల తొంభై ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే)** రికవరీకి మరియు **08.09.2018 నుండి** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అంటే పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారెంటర్(లు)/ తనఖాదారు(లు)/యజమాని(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అమ్మడం జరుగుతుంది. రిజర్వ్ ధర ఇలా ఉంటుంది:

| క్ర. సం. | ప్రాపర్టీ వివరాలు | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) | వేలం ఐడి |
|---|---|---|---|---|
| 1 | **రెండు టన్నెల్ బోరింగ్ యంత్రాల సంఖ్య (2 TBMలు)** BMRCL పీన్యా డిపో, పీన్యా, బెంగళూరులో-560058, కర్ణాటకలో **ఉంచబడింది. సైట్ యొక్క** Google **కోఆర్డినేట్స్:** Latitude: **13.040859** North, Longitude: 77.535964 East. | 12.24 Cr | 1.24 Cr | 329442 |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.axisbank.com/auction-notices మరియు/లేదా https://axisbank.auctiontiger.net (వేలం ఐడి పైన పేర్కొనడం జరిగింది) లో అందించిన లింక్‌ను చూడండి.

**తేది - 05-03-2025, ప్రదేశం- ముంబై** **సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**





## 33 కెవి గట్టుగూడెం ఫీడర్ ప్రారంభం..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 04, (సాక్ష్యం న్యూస్),** గంగారాం 132 కెవి సబ్‌స్టేషన్ నుండి కొత్త 33 కెవి గట్టుగూడెం ఫీడర్ ను ఎస్ ఈ ఓ పి మహేందర్, డి ఈ ఓ పి నందయ్య, ఏడి ఈ అశ్వారావుపేట వెంకటరత్నం మంగళవారం ప్రారంభించారు.వేసవి చర్యల ప్రణాళిక లో భాగంగా వారు గంగారాం 132 కెవి సబ్‌స్టేషన్ నుండి కొత్త 33 కెవి గట్టుగూడెం ఫీడర్ ను విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే 344 ఏ ఎమ్ పి ఎస్ వరకు లోడ్ పొందుతున్న 33 కెవి మండలపల్లి ఫీడర్ నుండి లోడ్ విభజన చేయడానికి చేపట్టిన తాజా విభజన చర్య ద్వారా 110 ఏ ఎమ్ పి ఎస్ కొత్త 33 కెవి గట్టుగూడెం ఫీడర్ కు మార్చి, ప్రస్తుతం 33 కెవి మండలపల్లి ఫీడర్ లోడ్ 220 ఏఎంపీఎస్ ఏ ఎం పి ఎస్ కు తగ్గిందన్నారు.ఈ కొత్త ఫీడర్ ప్రారంభంతో, మండలపల్లి ఫీడర్ పై భారాన్ని తగ్గించడం ద్వారా మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందించడానికి దోహద పడిందని తెలిపారు .

## ఘనంగా లైన్ మాన్ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 04,(సాక్ష్యం న్యూస్ ),** బూర్గంపహడ్ మండలం తాళ్ల గోమ్మూరు సబ్‌స్టేషన్లో లైన్మెన్ దివాస్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం డిఈ జీవన్ కుమార్, ఏడిఈ వేణు ముఖ్య అతిథులుగా పాల్గొని అత్యవసర పరిస్థితిలలో విద్యుత్ సరఫరా చేసేందుకు లైన్ మాన్ క్షేత్రస్థాయిలో పనిచేసే యుద్ధ వీరుల ఆన్ మ్యాన్డ్ ఆర్టిషన్ జే ఎల్ ఎం, ఏ ఎల్ ఎమ్ ,ఎస్ ఎల్ ఐ ,ఎఫ్ ఎం ప్రతి ఒక్కరిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరగకుండా పనులుచేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు.అవార్డు ఇస్తూ ఎంక్రేజ్ చేశారు.ఉన్నతాధికారులు క్రింద స్థాయిలో పని చేస్తున్న వారి భద్రతే సంస్థ కి ముఖ్యమని పేర్కొన్నారు. అందరు పాటించి, సీఎండీ ఎంతో సహకారాన్ని అందించుతున్నారని ,లైన్ మాన్ దివాస్ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉపేందర్, సిబ్బంది , తదితరులు ,పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**చిట్యాల మార్చ్ 04(సాక్ష్యం);** చిట్యాల మండలము గుండ్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా ఆయా పాత్రలో అభినయించారు. విద్యాశాఖ మంత్రిగా ఏ సంజన,కలెక్టర్ బి శ్రావణి,డీఈవో కే శిరీష, ప్రధానోపాధ్యాయులుగా బి అక్షిత, విద్యార్థులు ఆయా పాత్రలో చక్కని అభినయం చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరెడ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధికారులుగా అభినయించిన తీరు చూసి అభినందించారు భవిష్యత్తులో విద్యార్థులు కూడా మంచి స్థానాల్లో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు,పి వెంకట్రావు,అబ్సాల్ షరీఫ్,వి పద్మ,జి రామ్ రెడ్డి,ఎస్ వెంకటరమణ,పి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## చండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక!!

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమం వల్ల ఉపాధ్యాయులు రోజు ఎదుర్కొనే సమస్యలు ప్రత్యక్షంగా మేము అనుభవించామని విద్యార్థులు తెలిపారు.అలాగే పదవ తరగతి విద్యార్థులు అందరు మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. స్వయం పరిపాలన సందర్భంగా డీఈవో గా రాజేష్, ఎంఈఓ గా ప్రవీణ్ హెచ్ ఎం గా నరేందర్ లు వ్యవహరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, వెంకట రామా రావు ,అరుణ, సంతోష్ కుమార్ ,గౌరీ శంకర శర్మ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ కార్యాలయంలో హస్తకళలపై శిక్షణ



**ములుగు ప్రతినిధి మార్చి 04 (సాక్ష్యం న్యూస్)** ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ & టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్తులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేతి వృత్తుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హార్నమెంటల్ (బాంబో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రయినలర్లు ద్వారా 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. దీనికోసం ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, దీంతో చేతి వృత్తుల వారికి సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడంతో పాటు ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాళ్ళ రూపంలో మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్,ఎఫ్బిఓ శ్యామ్ సుందర్,శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ఆవిష్కరణ



**ములుగు ప్రతినిధి మార్చి 04 (సాక్ష్యం న్యూస్)** ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ మంగళ వారం ములుగు జిల్లా మంగపేట మండలంలో అధికారులు ఆవిష్కరణ చేశారు.జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు స్టేట్ కమిటీ క్యాలెండర్ ను మంగపేట మండలంలో మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల తాహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై టివిఆర్ సూరి, ఎంఈఓ మేనక లకు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాదే శ్రీనివాసచారి, మండల ఇన్చార్జి మలికంటి శంకర్, మండల కమిటీ సభ్యులు దాసరి ముత్తయ్య, రవి, శ్రీరామ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్‌సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 4 (సాక్ష్యంన్యూస్)** ములుగుజిల్లా అంతర్జాతీయ మాన వ హక్కుల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెంది న బానోత్ వెంకన్నను జా తీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.



## పంపు హౌస్‌ని సందర్శించిన పాయం







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతిని ధి, మార్చి 04,(సాక్ష్యం న్యూస్)** ,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం పంపు హౌస్ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు . మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లోని గోదావరి నీటిని వెలికి తీసే పెద్ద మోటర్లను పరిశీలించారు .ఎప్పటికప్పుడు మోటార్లను మెయింటినెన్స్ చేయాలని అవసరమైతే స్పేర్ మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని, రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు తగు సూచనలను సూచించారు.మున్సిపాలిటీ ఏరియాలలో ఎటువంటి నీటి కొరత రాకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ,పాల్గొన్నారు.

## రూ.5.20 కోట్ల విలువైన గంజాయి కాల్చివేత..





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 04,(సాక్ష్యం న్యూస్ ),** ఉమ్మడి ఖమ్మం జి ల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో 30 కేసుల్లో పట్టుకున్న 1040 కేజీల రూ.5.20 కోట్ల విలువైన గంజాయిని మంగళవారం కాల్చివేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జి ల్లా తల్లేడ మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో ప్రభుత్వ అమోదాం పొందిన ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటెడ్‌లో గంజాయిని దహనం చేశారు. వివరాల్లోకెళ్తే ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి అదేశాలతో అశ్వరావుపేట, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, యెల్లేందు, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని రూ.5.20 కోట్ల విలువ చేసే గంజాయిని దహనం చేశారన్నారు.



## గాంధీ భవన్‌లో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆవుల

**మెదక్ జిల్లా ప్రతినిధి 4 మార్చ్ సాక్ష్యం** ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్ , మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి

* వరంగల్ జిల్లా ఎన్ సీడీ ప్రోగ్రాం ఆఫీసర్




**ఖానాపురం మార్చి4 (సాక్ష్యం న్యూస్ ):** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లాఎన్ సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోరిక రవీందర్ అన్నారు.ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆశాలకు వైద్య సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో డాక్టర్ పోరిక రవీందర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు,మాతా శిశు సంరక్షణ,వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు టీబీ ప్రోగ్రాంలో కలెక్షన్ ఆఫ్ క్వాలిటీ కఫం సేకరించడం వల్ల ఫాల్స్ పాజిటివ్ ఫాల్స్ నెగిటివ్ వుండవనితెలిపారు. మలేరియా ఫైలేరియా డెంగ్యూ ఎండాకాలంలో ముఖ్యంగా నీరు కలుషితం వల్ల టైఫాయిడ్ వస్తుందని ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు.30సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్,పరీక్షలుచేయాలని నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి పల్లె డాక్టర్లు డా. కల్పన డా. సునీత డా.రాకేశ్ సీహెచ్ ఓ రాజయ్య హెల్త్ సూపర్ వైజర్ దామోదర్ రెడ్డి , దేవిక,స్టాఫ్ నర్స్ చిన్ని, సబిత ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ వైద్య సిబ్బంది కనకలక్ష్మి పరోషిణి సుజాత రజిత జ్యోతి విజయ విజయ రాణి రమ్య భార్గవి జ్యోతి ప్రతిభ హెల్త్ అసిస్టెంట్ లు భాస్కర్ రాంప్రసాద్ భద్రు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టగా రూ. 5,75,876 ఆదాయం వచ్చినట్లు ఈ వో శ్రీనివాస్ తెలిపారు. ఐదు నెలల తర్వాత ఇవాళ హుండీ లెక్కింపు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలోదేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, చిన్నగొట్టిముక్ల గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, హరిసింగ్ నాయక్, నరహరి, రాజ రాజేశ్వరి సేవ సమితి తదితరులు పాల్గొన్నారు.



# సమానత్వంతోనే సమాజ పురోగతి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ పురుష సమానత్వంతోనే సమాజం. పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుందర్. జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు తి స్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం. కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సర్వనియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం , జిల్లా సంక్షేమ అధికారి జయంతి, కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ జె. అనితా రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తదితరులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ బోడ్, తిరుపహరి శేషు. మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మామునూరు ఎయిర్ పోర్ట్ భూనిర్వాసితుల ఆందోళన



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :** మామునూరు ఎయిర్ పోర్టుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం సర్వే కోసం వెళ్లిన అధికారులను మామునూరు విమానాశ్రయ భూ నిర్వాసిత రైతులు అడుకున్నారు. అనంతరం ఆర్డీవో సత్యపాల్ రెవిన్యూ అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఐనప్పటికి నక్కలపల్లి, గుంటురుపల్లి, నల్లకుంట, గాడిపెల్లి గ్రామస్థులు నిరసన చేపట్టారు. తమ ఊరికి వచ్చే రోడ్డుకి ప్రత్యామ్నాయ మార్గం కావాలని, రైతులకు మార్కెట్ ధరకి తగినట్టుగా పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని తెలిపారు. అప్పుడే సర్వే చేసేందుకు అనుమతిస్తామని తేల్చిచెప్పారు.జై జవాన్.. జై కిసాన్.. అని సుమారు 200 మంది రైతులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.

## సదాశివపేట పట్టణంలో బుధవారం జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు 144 సెక్షన్. ఇన్స్పెక్టర్ ఎం మహేష్ గౌడ్




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాలు మేరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది పట్టణంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాలు మేరకు రేపు జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేశామని అన్నారు కాలేజ్ ఆవరణలో జిరాక్స్ సెంటర్లు గానీ బెల్ట్ షాపులు గాని వైన్ షాపులు గాని తెరిచి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని 144 సెక్షన్ అమలులో ఉంటుందని సదాశివపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు

## మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

* వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసినమహిళ గెజిటెడ్ అధికారులకు హెల్త్ క్యాంప్ మరియు గేమ్స్ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ సత్యాశారద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం సెలవు ఉంటుంది, కానీ మహిళలకు సెలవు అనేది ఉండదని తెలిపారు. నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం శాఖ పరమైన అభివృద్ధి లో భాగంగా ఒక మహిళ నిరంతరం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బాధ్యులకు వరంగల్ హనుమకొండ టిజిఓ నాయకులకు, మహిళా ఉద్యోగులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నడునేని జగన్ మోహన్ రావు జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వెటర్నరీ డాక్టర్ శ్రీలక్ష్మి , ప్రాజెక్ట్ డైరెక్టర్ కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## వటపత్రశాయిగా యాదగిరీశుడు..

యాదగిరిగుట్ట: ఉదయం వటపత్రశా యిగా, రాత్రి హంస వాహన సేవలో లక్ష్మీ నరసింహ స్వామి మహాద్భుత దర్శనభాగ్యం భక్తులకు కలిగింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నాలుగు రోజులుగా ఏకకుండాత్మక, నావాహ్నిక, పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో జరుగుతున్నాయి. ప్రధా నాలయంలో మంగళవారం వేకువజామున ద్వారతోరణ పూజ, ధ్వజ కుంభారాధన, అగ్ని ఆరాధన, మూల మంత్ర, పంచసూక్త హవనం తదితర పూజలను ఆలయ ప్రధానార్చకులు, యాజ్ఞికులు, రుత్వికులు, పారాయణందారులు నిర్వహించారు.అనంతరం ఉదయం 8.00 గంటలకు స్వామివారిని వంటపత్ర శాయి అలంకారంలో ప్రత్యేక పల్లకిపై అధిష్టించారు. రుత్వికులు, వేదపండితులు స్వామివారి అలంకార సేవ ముందు దివ్య ప్రబంధ వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనాలు గావించారు. అనంతరం డోలు సన్నాయి, మేళాలతో స్వామివారిని ప్రధానాల మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామి వారిని తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండ పంలో ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తుల వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈఓ భాస్కరరావు, డీఈఓ దొర్భల భాస్కర్ శర్మ, ప్రధానర్చకులు నల్లన్ తీఘల్ లక్ష్మీనరసింహ చార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన పాటల నిరాజనంలో పాల్గొన్న బీసీ రాష్ట్రనాయకులు! సేవ రత్న అవార్డు గ్రహీతబండారి గంగాధర్






**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండలం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో పాల్గొనడం జరిగింది . ప్రజా పాలన పాటల నిరంజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది అని అన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ యొక్క పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అక్క. మోత్కుపల్లి నర్సింలు , జేరిపోతుల పరుశురాములు, జయరాజన్న , పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..

**నారాయణఖేడ్ మార్చ్ 4(సాక్ష్యం న్యూస్ )**అంగన్వాడి ఉద్యోగులకు 18,000 జీతం పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈరోజు హైదరాబాద్ లో ప్రజా దర్బార్ లో సీఎం ను కలవడానికి సిఐటియు పిలుపు ఇవ్వడంతో నారాయణఖేడ్ అంగన్వాడీ టీచర్లకు అరెస్ట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ సిఐటియు అనుబంధ అంగన్వాడి యూనియన్ టీచర్స్ ఉన్నారు మినీ టీచర్లకు కూడా మెయిన్ టీచర్లకు ఇస్తున్న జీతం ఇవ్వాలని గతంలో రెండు నెలలు మాత్రమే ఇచ్చి ప్రస్తుతం 7000 జీతం ఇస్తున్నారని యధావిధిగా మినీ వాళ్లకు మెయిన్ టీచర్లకు ఇస్తున్న పెండింగ్ జీతం మినీ టీచర్లకు ఇవ్వాలని ప్రజాదర్బాల్లో కలవడం జరిగింది.




## దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే..



**నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 4(సాక్ష్యం న్యూస్ )** కల్హేర్ మండలం మాసన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో దుర్గమాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీరామ్ దిలీప్ కుమార్,వైస్ ఎంపీపీ నారాయణ్ రెడ్డి , మాజీ మండల అధ్యక్షుడు నారాయణ్ రావు గారు,మాజీ ఎంపీటీసీ మొగులయ్య,నిజాంపేట్ మాజీ కాంగ్రెస్ ఎంపీటీసీ లింగరెడ్డి నాయకులు కుర్మ సాయిలు, పోతి రెడ్డి, విట్టల్ రెడ్డి,చిన్న సాయిలు, పోచయ్య, సంగా రెడ్డి, నాగరాజు,రవి, రమేష్,బాలయ్య,సుధాకర్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం..



**మొయినాబాద్:** మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో పెద్ద చెరువు కట్టమైసమ్మ దేవాలయం పునఃప్రతిష్టాపన ద్వితీయ వార్షిక మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్టాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో ఏడాదిలోనికి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేదపండితులతో శత సప్త చండీయాగం నిర్వహించారు.అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. వార్షికోవత్సంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. హోమం కార్యక్రమాన్ని ఆదాయ పన్ను శాఖ మాజీ అధికారి రాములు, కె మల్లేశ్ గౌడ్ దంపతుల చేతులు మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త జైపాల్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు కె మల్లేశ్ గౌడ్, జి నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఏ లావణ్య భాస్కరాచారి, మాజీ ఎంపీటీసీ ఈగ రమాదేవి రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గడ్డం వెంకట్‌రెడ్డి, నిర్డుల మహేందర్‌రెడ్డి, మల్లేశ్, మైసయ్య, జి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహ్మారెడ్డి, పెద్ద వెంకట్‌రెడ్డి, భాస్కరా చారి,ఈగ రవీందర్‌రెడ్డి, పోతుల ప్రభు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పూస్తేల తాడు చోరీ కేసు చేధన

•వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



**సాక్ష్యం (పాపన్నపేట,మార్చి4)** బంగారు మంగళసూత్రలను దొంగిలించిన నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట ఠాణా ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా ఏడుపాయలలో మహిళాల మెడలో నుంచి పూస్తేల తాడు అపహారణ,ఐదు దొంగతనం కేసులలో ఏడుగురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.121 గ్రాముల బంగారు మంగళ సూత్రలను,చోరీ కి ఉపయోగించిన TG15 T 6090 ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సిసి ఎస్ ఇన్స్ పెక్టర్ రాజారెడ్డి,ఐటీ సెల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..

**న్యూఢిల్లీ :** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఇప్పటి వరకు కోర్టు నుంచి తమకు నోటీసులు రాలేదని ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ప్రతివాదుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి సహా ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. 22వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే దాకా..? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి..? ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆ తర్వాత హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను డివిజన్ బెంచ్ రివర్స్ చేసింది. ఇప్పటికి ఏడాది పూర్తయింది. కావాలని ఆలస్యం చేస్తున్నారు అని సుందరం పేర్కొన్నారు.



# కృత్రిమ మేధకూ మతిమరుపు



**మనుషుల్లో ఆలోచించటం, కార్యకారణాలను గుర్తించటం, జ్ఞాపకశక్తి, ఊహించటం, పదాలు నేర్చుకోవటం వంటి విషయ గ్రహణ సామర్థ్యాలు క్షీణించటం చూస్తూనే ఉంటాం. తప్పులనూ చేస్తుంటాం.**

మనుషుల్లో ఆలోచించటం, కార్యకారణాలను గుర్తించటం, జ్ఞాపకశక్తి, ఊహించటం, పదాలు నేర్చుకోవటం వంటి విషయ గ్రహణ సామర్థ్యాలు క్షీణించటం చూస్తూనే ఉంటాం. తప్పులనూ చేస్తుంటాం. ఇది మనకే పరిమితమనుకుంటే తప్పులో కాలేసినట్టే. మహా మేధగా భావిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) సైతం విషయగ్రహణ క్షీణతకు గురవుతుంది! ఆశ్చర్యంగా అనిపించినా ఇదే నిజమేనని తాజా అధ్యయనం పేర్కొంటోంది. ముఖ్యంగా జబ్బుల నిర్ధరణలో పొరపడే అవకాశముండటం సందేహాలను రేకెత్తిస్తోంది. 'కృత్రిమ మేధ వెల్లువతో ఆఫీసు ఉద్యోగాలు మాయమవుతాయి.'

**'అంత సీనేమీ లేదు, దీనికీ కొన్ని పరిమితులు లేకపోలేదు.'**

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మీద ఇలాంటి వాదోపవాదాలు చాలాకాలంగా నడుస్తూనే ఉన్నాయి. ఈ భయాలను, ఆందోళనలను తగ్గించే.. అలాగే మరింత పెంచే కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వయసు మీద పడుతున్నకొద్దీ మనుషుల్లో మాదిరిగానే ప్రముఖ ఏఐ మోడళ్లు, చాట్‌బాట్స్‌లోనూ విషయగ్రహణ సామర్థ్యం క్షీణిస్తున్న లక్షణాలు కనిపిస్తున్నట్టు బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడైంది మరి. ఇదేమీ అల్లాటప్పాగా తేల్చిన విషయం కాదు. జబ్బుల నిర్ధరణలో ఇప్పుడు వాడుకుంటున్న లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు, చాట్‌బాట్స్‌ను మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్స్ (మోకా) పరీక్షతో పరిశీలించి మరీ గుర్తించిన సంగతి. ఇందులో చాట్‌జీపీటీ 4, చాట్‌జీపీటీ 4ఓ, క్లాడ్ 3.5, జెమినీ 1, జెమినీ 1.5 వంటి ప్రముఖ చాట్‌బాట్స్ పని తీరును విశ్లేషించటం గమనార్హం.

### ఒకింత ఆందోళన

ఇప్పటికే వైద్యరంగంలో ఏఐ టూల్స్‌ను విరివిగా వాడుకుంటున్నారు. ఇవి రోగుల రికార్డులను క్రోడీకరించటం, వారికి అనుగుణమైన చికిత్స ప్రణాళికలను రూపొందించటం.. సీటీ స్కాన్లు, ఎక్స్‌రేలు, ఎంఆర్ఐల వంటి పరీక్షలను విశ్లేషించటం వంటివి చేస్తున్నాయి. ప్రయోగ పరీక్షల్లో, మందుల రూపకల్పనలో కచ్చితత్వాన్ని పెంచటానికి, ఖర్చును తగ్గించటానికీ ఇవి ఉపయోగపడుతున్నాయి. క్యాన్సర్ వంటి తీవ్ర జబ్బుల చికిత్సల్లోనూ దన్నుగా నిలుస్తున్నాయి. ఏఐ సాయంతో పరీక్షలను విశ్లేషించటం ద్వారా తొలిదశలోనే జబ్బులను పట్టుకోవచ్చు, నిర్ధరించొచ్చు. అంతేకాదు, జబ్బు ముదురుతున్న తీరును అర్థం చేసుకోవటానికి, అవసరమైతే చికిత్సలను మార్చటానికీ ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం కొంత ఆందోళన రేకెత్తిస్తోంది.

ఏంటీ మోకా పరీక్ష?


వృద్ధుల్లో డిమెన్షియా తొలిదశ లక్షణాలను మోకా పరీక్షతో అంచనా వేస్తుంటారు. దీన్ని పరిశోధకులు డిజిటల్ నమూనాలోకి మార్చటమే కాకుండా, దీంతో కృత్రిమ మేధనూ పరీక్షించారు. జాగరూకత, జ్ఞాపకశక్తి, కార్య నిర్వహణ సామర్థ్యాల వంటి వాటిని నిశితంగా విశ్లేషించారు. ఒక్క చాట్‌జీపీటీ 4ఓ తప్ప మిగతా అన్ని లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లలోనూ ఒక మాదిరిగా విషయగ్రహణ సామర్థ్యం క్షీణించినట్టు, వీటిల్లో డిమెన్షియా తొలిదశ లక్షణాలు కనిపించినట్టు తేలటం గమనార్హం. మనుషుల్లో మాదిరిగానే వీటిల్లోనూ వయసు మీద పడటమే ఇందుకు కారణమవుతుండటం విచిత్రం. వయసు మీరిన రోగుల మాదిరిగా పాత చాట్‌బాట్స్ కూడా మోకా పరీక్షలో వెనకపడుతున్నట్టు తేలింది! ప్రముఖ చాట్‌బాట్స్‌లో విషయ గ్రహణ క్షీణత స్పష్టంగా కనిపిస్తుండటం, ఇది జబ్బుల నిర్ధరణలో విశ్వసనీయత మీద ప్రభావం చూపే అవకాశముండటమే ఇప్పుడు ఆలోచింప జేస్తోంది. ఇది రోగుల నమ్మకాన్నీ దెబ్బతీసే ప్రమాదముంది. కృత్రిమ మేధ త్వరలో డాక్టర్ల స్థానాన్ని ఆక్రమిస్తుందనే భావనలనూ ఇది సవాల్ చేస్తోంది.

### పరిమితులు సుస్పష్టం

ఏఐ విషయ గ్రహణ పరిమితులను ఈ అధ్యయనం స్పష్టంగా చూపుతోంది. ఇప్పటికే దీన్ని వైద్య సాధనాలుగా ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో దీని విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారే అవకాశమూ కనిపిస్తోంది. నిజానికి ఏఐ మోడళ్ల సామర్థ్యం మీద అనుమానాలు రేకెత్తటం ఇదే మొదటిసారి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఆసుపత్రుల్లో రోగుల వివరాలను నమోదు చేయటానికి వాడుతున్న ఓపెన్‌ఏఐకి చెందిన ట్రాన్స్‌క్రిప్షన్ టూల్ 'భ్రమలు, భ్రాంతులకు' లోనవుతున్నట్టు గత సంవత్సరం అక్టోబరులో చేపట్టిన అధ్యయనంలో బయటపడింది. రోగులు చెప్పని సంగతులనూ ఇది పేర్కొనటం సందేహాలకు తావిచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా పరిశోధకులూ అప్పట్లోనే ఏఐ విషయగ్రహణ సామర్థ్యాలను పరీక్షించారు. ఐక్యూ పరీక్షలు, దృశ్య సమస్యల ద్వారా ఏఐ మోడళ్లను విశ్లేషించారు. ఓపెన్ సోర్స్, క్లోజ్డ్ సోర్స్ ఏఐ మోడళ్లు రెండూ ఆలోచన, తార్కిక, కార్య నిర్వహణ సామర్థ్యాల విషయంలో ఇబ్బందులు పడినట్టు గుర్తించారు.

### అటూ ఇటూ.. రెండు కోణాలూ..

అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన వైద్యం వంటి రంగాల్లో ఏఐని వాడుకుంటున్నప్పుడు తప్పులు అతి తక్కువగా జరిగేలా చూసుకోవటం చాలా ముఖ్యం. ఇది తప్పులు చేస్తే రోగులకు ఏఐ మీద నమ్మకం సడలుతుంది. ఇప్పటికే దీని ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. వైద్యరంగంలో ఏఐని బాధ్యతాయుతంగా వాడే విషయంలో చాలామంది రోగులకు, వారి కుటుంబ సభ్యులకు నమ్మకం లేనట్టు ఇటీవల జామా పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంటుండటమే దీనికి నిదర్శనం. ఆరోగ్యానికి సంబంధించిన తమ సమాచారం భద్రంగా ఉంటుందో లేదోననే అనుమానం బలంగా వ్యక్తమైంది. అలాగని అంతా ప్రతికూలమే అనుకోవటానికి లేదు. ఏఐ పట్ల సానుకూల కోణమూ లేకపోలేదు. మనుషుల స్థాయిలో ఏఐకి విషయగ్రహణ సామర్థ్యాలను కట్టబెట్టటానికి సంస్థలు నిశితంగా దృష్టి సారిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)తో ఏఐ మోడళ్లను ఇంకాస్త పరిపుష్టం చేస్తున్నాయి. తార్కిక ధోరణులతో అంచెలంచెలుగా ఆలోచించాలంటూ ఏఐ మోడళ్లకు ప్రాంప్ట్‌ను అందించగా అవి గణనీయంగా మంచి నైపుణ్యాన్ని, పురోగతిని ప్రదర్శించినట్టు యూఎస్‌సీ పరిశోధకులు గుర్తించారు కూడా. హింట్స్‌తో మోడళ్లకు మార్గనిర్దేశం చేసినప్పుడు వాటి నైపుణ్యం నూటికి నూరు శాతం మెరుగవటం విశేషం. మనసుంటే మార్గముంటుందని ఇవి సూచిస్తున్నాయి. ఏఐ మోడళ్లకు 'వయోభారం' పడకుండా, ఎప్పటికప్పుడు వినూత్నంగా రూపొందిస్తే నమ్మకం, విశ్వసనీయత సడలకుండా కాపాడుకోవటం అసాధ్యమేమీ కాదు.



# ప్రతిబింబాలతో మాయ!

వాన వెలిసిన తర్వాత వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సమయం.. ఫొటోగ్రఫీకి అనుకూలంగా ఉంటుంది. ఇక రోడ్లపై నిలిచిన వాననీటిలో.. భవనాలు, చెట్ల ప్రతిబింబాలు ప్రత్యేకంగా కనిపిస్తుంటాయి. వాటిని కెమెరాల్లో బంధించడమే.. 'రిఫ్లెక్షన్ ఫొటోగ్రఫీ'. నీళ్లు, గాజు, అద్దాలు, పాలిష్ చేసిన ఉపరితలాలను ఉపయోగిస్తూ.. అద్భుతమైన చిత్రాలు తీసే సృజనాత్మక కళ. మొబైల్ ఫోన్‌తో.. ప్రొఫెషనల్ గేర్ అవసరం లేకుండానే.. అద్భుతమైన రిఫ్లెక్షన్ ఫొటోలను తీయవచ్చు. మీ స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించి రిఫ్లెక్షన్ ఫొటోగ్రఫీలో నైపుణ్యం సాధించడానికి కావాల్సిన చిట్కాలు, పద్ధతులను ఈ ఎపిసోడ్‌లో తెలుసుకుందాం.

మొబైల్ కెమెరా'నే ఎందుకు?

పోర్టబుల్ : ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు. ఆకస్మికంగా ఫొటో తీయాలనుకుంటే.. వెంటనే జేబులోంచి తీసి 'క్లిక్' అనిపించొచ్చు.

ఫాస్ట్- ఫ్లెక్సిబుల్ : మొబైల్ కెమెరాలతో లైటింగ్, యాంగిల్స్‌ను త్వరత్వరగా అడ్జస్ట్ చేసుకోవచ్చు.

క్రియేటివ్ యాంగిల్స్ : స్మార్ట్‌ఫోన్లను వాడటం చాలా సులువు. రిఫ్లెక్షన్ ఫొటోగ్రఫీలో ఎక్కువగా 'లో యాంగిల్'.. అంటే కింద కూర్చుని ఫొటోలు తీయాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో స్మార్ట్‌ఫోన్ కంఫర్ట్‌గా ఉంటుంది. దీని సాయంతో క్లోజ్-అప్ షాట్‌లను సులభంగా తీయవచ్చు.

ప్రొ టిప్ : మరింత డ్రమాటిక్ రిఫ్లెక్షన్ ఫొటోల కోసం మంచి అల్ట్రా-వైడ్‌లెన్స్ ఉన్న మొబైల్ ఫోన్‌ని ఉపయోగించండి.

1. ఉత్తమమైన రిఫ్లెక్టివ్ సర్ఫేస్‌లు అద్భుతమైన ప్రతిబింబాలను ఫొటో తీయడానికి..

నీరు (సరస్సులు, నీటి కుంటలు, కొలనులు) : గుట్టలు, కొండలకు సహజసిద్ధమైన రిఫ్లెక్షన్స్ అందిస్తాయి.

గ్లాస్ కిటికీలు, ఆకాశ హర్మ్యాలు : నగరాలు, భవనాల ప్రతిబింబాలను అద్భుతంగా చూపిస్తాయి.

అద్దాలు : పోర్ట్రెయిట్‌లు, సృజనాత్మక కంపోజిషన్స్ కోసం ఉపయోగపడతాయి.





మెరిసే భవనాలు, టైల్స్ : ఇండోర్ సెట్టింగ్‌లలో ఇల్యూజన్స్ కోసం పనికొస్తాయి.

కారు ఉపరితలాలు, మెటల్ వస్తువులు : వీటిలో నగర దృశ్యాలు, వీధుల ప్రతిబింబింబాలను మరింత అందంగా ఫొటోలు తీయొచ్చు.

ప్రొ టిప్ : వర్షం తర్వాత రోడ్లపై నిలిచే నీరు.. అందమైన ప్రతిబింబాలను సృష్టిస్తాయి. కాబట్టి.. వర్షం వెలిశాక తడి వీధుల్లో విహరించండి. అద్భుతమైన ఫొటోలను తీయండి.

2 కెమెరా సెట్టింగ్‌లు

ఫోకస్ : మీకు కావాల్సిన రిఫ్లెక్షన్ ఆబ్జెక్ట్ స్పష్టంగా ఉండేలా చూసుకోండి.

ఎక్స్‌పోజర్ : ఫొటోలు ఓవర్ ఎక్స్‌పోజ్ కాకుండా ఉండేందుకు ఎక్స్‌పోజర్‌ను అడ్జస్ట్ చేయండి.

హెచ్‌డీఆర్ మోడ్ : అధిక కాంట్రాస్ట్ ఉండే ప్రాంతాలలో.. లైట్స్, షాడోస్‌ని బ్యాలెన్స్ చేసేందుకు హెచ్‌డీఆర్ మోడ్‌ను ఉపయోగించండి.

గ్రిడ్ లైన్లు : రిఫ్లెక్షన్లను సమరూపంగా అమర్చడంలో ఇవి సహాయపడతాయి.

అల్ట్రా వైడ్ మోడ్ : ఈ మోడ్.. దృశ్యాన్ని మరింత విస్తరిస్తుంది. ప్రతిబింబాలను మరింత నాటకీయంగా మారుస్తుంది.

3. లైటింగ్ టెక్నిక్స్..

గోల్డెన్ అవర్ : సూర్యోదయం, సూర్యాస్తమయంలో ఉండే మృదువైన లైటింగ్.. ప్రతిబింబాల అందాన్ని పెంచుతుంది.

బ్లూ అవర్ : సూర్యాస్తమయం తర్వాత మెరుస్తున్న నగర లైట్లతో.. అర్బన్ రిఫ్లెక్షన్స్‌ను అద్భుతంగా బంధించొచ్చు.

మేఘాలు : ఆకాశంలో దట్టంగా కమ్ముకునే మేఘాలు.. ప్రకృతిని కొత్తగా చూపిస్తాయి. రిఫ్లెక్షన్లు ఓవర్ ఎక్స్‌పోజర్ కాకుండా చూస్తాయి.

నైట్ రిఫ్లెక్షన్స్ : నగరాల్లో నదులు, సరస్సుల (మూసీ, హుస్సేన్‌సాగర్)లో కనిపించే భవనాలు, సిటీ లైట్లు, నియాన్ రిఫ్లెక్షన్లను క్యాప్చర్ చేయండి.

ప్రొ టిప్ : క్రియేటివ్ నైట్ రిఫ్లెక్షన్స్ కోసం కృత్రిమ లైట్లను (వీధిదీపాలు, నియాన్ సంకేతాలు) ఉపయోగించండి.

మొబైల్ ఫోన్‌తో అద్భుతమైన రిఫ్లెక్షన్ ఫొటోగ్రఫీని ఆస్వాదించండి. మరింత క్రియేటివ్‌గా ఆలోచిస్తూ.. విభిన్న ఉపరితలాలు, లైటింగ్, యాంగిల్స్‌తో సరికొత్త ప్రయోగాలు చేయండి. ప్రత్యేకంగా కనిపించే, కంటికి ఆకట్టుకునే కంపోజిషన్స్‌ని సృష్టించండి.

# ఖర్చుల నివారణకు కాకేబో

డబ్బు ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ చెల్లింపులు పెరిగిపోవడంతో ఒకప్పటి కంటే ఈ నియమం అవసరం ఇప్పుడే ఎక్కువ. ఈ దిశగా మన రోజువారీ ఆర్థిక అలవాట్లను క్రమబద్ధం చేసుకోవడానికి 'కాకేబో' గొప్పగా ఉపయోగపడుతుంది.

**ఖర్చులో జాగ్రత్త** కాకేబోలో మన ఖర్చుల వివరాలు చేత్తో రాసుకుంటాం. కాబట్టి, ఖర్చు విషయంలో మనకు భావోద్వేగ సంబంధం ఉంటుంది. డబ్బును జాగ్రత్త చేసుకోవడానికి దారిచూపుతుంది.

**అవసరమే ప్రధానం:** కాకేబో ఆర్థిక పరిశీలనను ప్రోత్సహిస్తుంది. ఏదైనా కొనాలనుకునే ముందు మీ ఆర్థిక లక్ష్యాలకు ఆ వస్తువు అవసరమో లేదో చూసుకోమని హెచ్చరిస్తుంది. ఈ రకమైన అవగాహన కాలక్రమంలో మనల్ని అవసరాల మేరకే ఖర్చు చేసేలా తయారుచేస్తుంది.

**ముందు పొదుపు:** ఖర్చు చేయడానికి ముందు పొదుపు ఆవశ్యకత గురించి కాకేబో నొక్కిచెబుతుంది. ఖర్చులు అన్నీ పోగా మిగిలింది పొదుపు చేయడానికి బదులుగా, ముందే పొదుపు చేయడం మనకు ఆర్థిక భద్రత ఇస్తుంది.

ఎన్నో పరిమితులతో కూడిన ఇతర బడ్జెటింగ్ పద్ధతులతో పోలిస్తే కాకేబో సరళంగా ఉంటుంది. పెద్దపెద్ద ఖాతాలు రాసుకునే బాధ ఇందులో ఉండదు. ఖర్చు చేయడంలో జాగ్రత్తగా ఉంటాం కాబట్టి, ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక సుస్థిరతకు హామీ లభిస్తుంది.





## బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

**బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.రంజాన్ పవిత్ర





మాసం సందర్భంగా సిటిజెన్ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మహిళలకు మంగళవారం నిత్యావసర సరుకులను అందజేశారు.బీఆర్ఎస్ నాయకులు అబ్బు ఆధ్వర్యంలో ఉచితంగా వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో సర్వమత సౌభ్రాతృత్వం విలసిల్లుతుందని అన్నారు. మత సామరస్యానికి, పరమత సహనానికి తెలంగాణ నెలవని తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. అల్లా కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయని ద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్ రెడ్డి స్వరూప రాణి మైనార్టీ నాయకులు ఖుద్దూస్ మహమ్మద్ బ్రూహాన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి 4 మార్చ్ సాక్ష్యం
పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు



మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి.తాజా మాజీ సర్పంచ్ లు జగన్ గురుమూర్తిగౌడ్, రాజయ్య లింగారెడ్డి,బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, ప్యాస్ చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య,కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్,నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి 4 మార్చ్ సాక్ష్యం
మంగళవారం కూల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు.. ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు. ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి ఆయువు పట్టు..

- **కార్యకర్తలను గౌరవించుకుందాం..**
- **ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి...**
- **నాయకులు ప్రజలతో మమేకమవ్వండి...**
- **స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటండి.**
- **ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్..**
- **గాంధీ భవన్ లో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం..**
- **మంత్రులు, ముఖ్యనేతలతో కలిసి**
- **పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..**

మెదక్ జిల్లా ప్రతినిధి 4 మార్చ్ సాక్ష్యం:
కార్యకర్తలే పార్టీ కి ఆయువు పట్టని, కార్యకర్తల శ్రమతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్ మంత్రులు దామోదర్ రాజ నరసింహ,కొండ సురేఖ మరియు ముఖ్య నేతలతో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా నిలబడుతూ సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు.
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలన్నారు.నాయకులు



హైదరాబాద్ నుంచి కదిలి క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.నాయకులంతా విబేధాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పార్టీ పెద్దలు సూచననలకనుగుణంగా ముందు కు వెళ్తామన్నారు. కార్యకర్తలను గౌరవిస్తూ వారి ప్రతి కష్టసుఖాల్లో అండగా నిలబడి కడుపులో పెట్టి చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చరవేస్తూ ప్రణాళిక బద్ధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలో సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇంచార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లు,ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది

మెదక్ జిల్లా ప్రతినిధి 4 మార్చ్ సాక్ష్యం
మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్



అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

## రుణమాఫీ, వడ్ల బోనస్, రైతు బీమా పథకం ఎగవేతకు రేవంత్ ప్రభుత్వం కుట్ర

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మార్చి4 (సాక్ష్యం న్యూస్ ) :
గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన రూ 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈసందర్భంగా నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ రైతులు బోనస్ పైసలు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ , కౌలు రైతుల విచారణ పేరు మీద కాలయాపనచేస్తున్నారన్నారు.రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందన్నారు.నర్సంపేట నియోజకవర్గనికిహమంజూరైన రెండో విడత పంట నష్టపరిహారంహ2630హమంది రైతులకు డబ్బుల చెల్లింపు జరగలేదని తెలిపారు.కాంగ్రెస్ అసమర్థ పాలనతో రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలి ఉందన్నారు.రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న



దాఖాలాలు లేవన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటేహముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్ర చేస్తున్నాడన్నారు. రైతు బీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించని లేని దుర్భర పాలన రేవంత్ సర్కార్ దిఅని దుయ్యబట్టారు.ఎల్ఐసీ ప్రీమియం రూ.750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ పెట్టిందన్నారు.రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారు. మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు.ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దు అని కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి, 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1,450 కోట్ల ప్రీమియం చెల్లించేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ.750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టాడని విమర్శించారు. సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుందన్నారు. దాదాపు 3 వేలకు పైగా కుటుంబాలకు రైతు బీమా పరిహారం దక్కలేదని తెలిపారు.ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.

## స్వయంకృషి వృద్ధాశ్రమం నందు అన్నదానం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
హన్మకొండ ములుగు రోడ్డున గల స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు బిట్ల వర్షిని పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వరంగల్ యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోహ హనుమకొండ జిల్లాకు చెందిన బిట్ల వర్షిని పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బిట్ల దేవశ్రీవల్లభ - రాణి దంపతులు సోదరి బిట్ల



హాసిని సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం నందు 385వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.హఈ కార్యక్రమంలో బిట్ల దేవశ్రీవల్లభ, రమా రాణి, బిట్ల హాసిని, బిట్ల వర్షిని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన మహిళ

(సాక్ష్యం న్యూస్)మార్చి 04 దంతాలపల్లి ప్రతినిధి
దంతాలపల్లి మండలం ధాట్ల గ్రామానికి చెందిన దొనికెన సుభద్ర వయసు 75 సం"లు, లారీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినది. వివరాల్లోకి వెళితే మృతురాలు దొనికెన సుభద్ర తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం దంతాలపల్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో నిన్న సోమవారము సాయంత్రం ఏడు గంటల సమయంలో దంతాలపల్లి బస్టాండ్ కాడ రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో వరంగల్ నుంచి ఖమ్మం వైపువెళ్లే %ూ16 ఎజు% 3344 నెంబరు గల లారీ నడిపే డ్రైవర్ షేక్ మహమ్మద్ జలానా (కోయిలగూడెం,వెస్ట్ గోదావరి,ఆంధ్ర ప్రదేశ్) అతివేగంగా అజాగ్రత్తగా తోలుకుంటూ వచ్చి సుభద్రకు టక్కరి ఇవ్వగా ఆమెకు తలకు దెబ్బ తగలడంతో ఆమెను వెంటనే హనుమకొండ అజారా హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ ఆమె రాత్రి 10.00 గంటలకు చనిపోయినదని మృతురాలి కుమారుడు దొనికెన నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు పేర్కొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు.. కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

- **2025-ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల పరిశీలన**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం
మార్చి 05 నుంచి 23 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల - 2025 నిర్వహణకు మంగళవారం జిల్లా కేంద్రంలో.కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం- 6066, రెండవ సంవత్సరం- (6418) మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు. ఇందులో జనరల్ 11408 మంది , ఒకేషనల్-1026 మొత్తం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఒకేషనల్ మొత్తం కలిపి- 12484 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు.పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు,





కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. పరీక్షలు నిర్వహించి ఏరియాలలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కుల్చారం తాసిల్దార్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బిటీపీఏస్ రైల్వే ట్రాక్ నిర్వాసితులతో చర్చలు విఫలం

### ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఉద్యోగం ఇవ్వాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 04,(సాక్ష్యం న్యూస్), ఇప్పల సింగారం పంచాయతీలోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులతో మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చర్చించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ప్రస్తుత భూమి విలువ ప్రకారం రేటు ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్





ఆర్ ప్యాకేజీ లేదా నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

2013 భూ సేకరణ చట్టంలోనే ఇవన్నీ ఉన్నాయని ఏజెన్సీ ఏరియాలో భూసేకరణ చట్టం తప్పనిసరిగా పాటించాలని, నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి గతంలో హైకోర్టు వారు వివిధ సందర్భాలలో ఇచ్చిన తీర్పులను, భూసేకరణ చట్టం లోని వివరాలను కలెక్టర్ కు వివరించారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి ఎక్కువ మొత్తం పోతేనే ఆర్ అండ్ ఆర్ వర్తిస్తుంది మీవి ఎక్కువ భూములు పోవడం లేదు కాబట్టి వర్తించదు అన్నారు. అవి కాకుండా ప్రభుత్వం నుండి మీకు అన్ని విధముల సహాయం చేస్తాం ,స్వయం ఉపాధి పథకాలు, మిగిలిన భూములలో డ్రిప్ సౌకర్యం, పామాయిల్ సాగుకు కావాల్సిన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. దీనికి నిర్వాసితులు తమకు కావాల్సింది భూసేకరణ చట్టం ప్రకారం ప్రభావిత కుటుంబాలకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం ఇస్తేనే భూసేకరణకు ఒప్పుకుంటాము లేని యెడల భూములు ఇచ్చే ప్రసక్తే లేదనీ తెలిపారు. మీరు ఏమి తెలియజేసిన మాకు వ్రాత పూర్వకముగా తెలియజేసిన యెడల మేము చర్చించి మా తుది నిర్ణయం తెలియజేస్తాము అని చర్చలను అర్ధాంతరంగా ముగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సోడే వెంకటేశ్వర్లు, భూ నిర్వాసితులు పాల్వంచ శ్రీను, సోడే రామచంద్రు, సోడే బుచ్చిరాములు, సోడే రవి కుమార్, బండారు కృష్ణ, నరసింహారావు. బండారు గాంధీ, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి..

### ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 04,(సాక్ష్యం న్యూస్ )

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని , ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




అన్నారు.మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు సబ్ డివిజన్ లో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్అమలు చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలని,పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని తెలిపారు. నేటి నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంభందించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లో పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి విద్యార్థులు సహకరించాలన్నారు. సహకరించగలరు. అనంతరం ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దేవాలయం కి వంటసామగ్రి అందించిన నాయి బ్రాహ్మణులు

ములుగు ప్రతినిధి మార్చి 04(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా ఏటూర్ నాగారంలో శివాలయం గుడికి నాయి బ్రాహ్మణ సంఘం వారు దడిగేలా సమ్మయ్య ఆధ్వర్యంలో 50 కేజీల ఇప్పటి ఇత్తడి



గిన్నెను శివాలయం గుడి కమిటీ ఛైర్మన్ మడుగూరి ప్రసాద్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ ఉమా రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నాయి బ్రాహ్మణ సంఘం ఏటూరు నాగారం వారికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమా రామలింగేశ్వర స్వామి గుడి కమిటీ మెంబర్స్ ఇర్సవడ్ల కిరణ్, వలస తిరుపతి, దుర్గం కొమురయ్య,, రామ్ లాల్,దాడిగేలా సత్యం, దడిగేల నారాయణ, దదిగేలా మహేందర్, దాడిగేల లక్ష్మణ్, దదిగేల నర్సింహులు, రాజారాం, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి..

### మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి04,( సాక్ష్యం న్యూస్ ) , మారుమూల గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు పెట్రోల్ బంకులను







నిర్వహించేందుకు అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తహ సిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన , త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవల కొత్తగా యూనిక్ డిజేబులిటీ ఐడి ( యు డి ఐ డి ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు సదరం శిబిరానికి ఎప్పుడు హాజరు కావాలనేది ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులు కు ఆస్కారం లేకుండా మీసేవ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యు డి ఐ డి పోర్టల్లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపంలో పోస్టల్ శాఖ ద్వారా ఇంటికి పంపిస్తారని తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప,కరక్కాయ ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని తెలిపారు. జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ టెండర్లు ఖరారు చేయాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి04,( సాక్ష్యం న్యూస్ ), భద్రాచలం డివిజన్లో తునికాకు సేకరణ టెండర్లు ఖరారు చేయాలని న్యూ డెమొక్రసీనేత ముసలి సతీష్ అన్నారు. మంగళవారం చర్ల మండల కేంద్రంలో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో ఆదివాసి యువకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణ పనులను రద్దుచేయుటకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. 2024 డిసెంబర్ నెలలోనే టెండర్లను పూర్తి చేసి ప్రూనింగ్ (కొమ్మకొట్టుడు) పనులను కూడా పూర్తి చేయాలి కానీ 2025 మార్చి నెల వచ్చిన టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదని ప్రూనింగ్ జరగలేదని ఆకు సేకరణ కనీస స్థాయికి తగ్గుతున్నదని ఆదివాసీల సాంప్రదాయ ఆదాయంపై ప్రభుత్వం వేటు వేసే దురుద్దేశంతో ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. అందుకోసమేనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎంపీలను అత్యధిక మెజార్టీతో ఆదివాసులు గెలిపించిందని తునికాకు సేకరణ వేసవిలో పెట్టకపోతే పంట ఆదాయం, ఆకు తెంపునుండి బీడీలు చుట్టూ వరకు లక్షల మంది మహిళలు ఉపాధి కోల్పోతరని యంత్రాలు లేని పరిశ్రమ అన్నం పెట్టే వేసవి అవసరాలను తీర్చుతుందని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదివాసీలపై పోడు దాడులు చేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఆదాయ వనరులపై వేటు వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తునికాకు సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని సంబంధిత ప్రభుత్వ ప్రతినిధులకు వ్యక్తిగత సెటిల్మెంట్ల ఫైనల్ కాకపోవడం వలన టెండర్లు ఖరారు కావడం లేదని లిటిగేంట్లు వారి వంతు పాత్ర పోషిస్తున్నారని ప్రజలు




ఆదాయంపై వేటు పడుతుందని, ఛత్తీష్ గడ్ ,మహారాష్ట్ర, ఒడిస్సా మధ్యప్రదే,శ్ రాష్ట్రాల్లో టెండర్లు పూర్తి అయ్యాయని ఆకు సేకరణకు సిద్ధమవుతున్నారని ఆయా రాష్ట్రాల్లో 50 ఆకు కట్టకు సేకరణ రూ. నాలుగు నుండి రూ .ఐదు వరకు ఉన్నదని కూలీ డబ్బులను బ్యాంకుల్లో జమ చేయడం వలన ఆకు సేకరణకు కూలీలు ఉత్సాహం చూపడం లేదని ఈ డబ్బులను అప్పుల కింద బ్యాంకులు మినయించుకోకుండా ప్రభుత్వం తగిన నిబంధనలతో మినహాయింపు ఇవ్వాలని బోనస్ డబ్బులు సాకాలంలో చెల్లించాలని ఆయన అన్నారు .బకాయిలు చెల్లింపులను పూర్తి చేయాలని, అవకతవకలకు పాల్పడిన ఫారెస్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు.బ్యాంకుల్లో జమ చేసిన బోనస్ డబ్బులతో సంబంధిత శాఖ వారు ప్రైవేటుగా వ్యాపారాలు చేసుకుంటున్నారని ప్రభుత్వం కూడా బోనస్ డబ్బులను ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నదని ఇప్పుడు పద్ధతులను నివారించి స్వార్థపరులను కట్టివేయాలని టెండర్లు ఖరారు కానీ ఎడల ప్రభుత్వమే ఆకును సేకరించి కూలీలకు ఉపాధి కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీతో పాటు ఇతర విప్లవ సంస్థలను కలుపుకొని ప్రజలను భాగస్వామ్యంగా చేసి నిర్వహించిన పోరాటాల వల్లనే ఆకు సేకరణకు రేట్లను పెంచుకున్నాం అన్నారు. తెలంగాణలో బకాయిలపడ్డ కోట్లాది రూపాయల తునికాకు బోనస్ ను వెంటనే చెల్లించాలని, ఆకు సేకరణ సమయంలో ప్రమాదాలకు గురయ్యే కూలీలకు తగిన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఇరుప రాజేష్ ,రమేష్ ,రాజు, ప్రణయ్ ,చలపతి కిరణ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికలపై అవగాహన

కోదాడ మార్చి 4 (సాక్ష్యం)

పట్టుదల ఏకాగ్రత తో చదివితే పరీక్షలలో విజయం సాధిస్తారని ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాపుగల్లు జరిగిన





పదవ తరగతి విద్యార్థుల కెరియర్ గైడెన్స్ అనే అంశం పై మోటి వేషన్ క్లాసులో రిటైర్డ్ హెడ్మాస్టర్ రిటైర్డ్ ఎంఈఓ ముత్తవరపు రామారావు తెలిపారు. స్టడీ స్కిల్స్ తో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అని శ్వాస పీల్చుకోవటం యోగాతో ఒత్తిడి తగ్గించుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనంతరం భవిష్యత్తులో స్థిరపడే విధంగా అనుకూలమైన కోర్సులు ఎంపిక చేసుకోవాలని తెలిపారు. చరిత్రలో ఎన్నో కష్టాలు పడి విజయాలను సాధించిన మేధావుల గురించి చెబుతూ వారి కెరియర్ ఎలా మలుచుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు అధ్యక్షత వహించి అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు దాతల ద్వారా భవిష్యత్తు చదువులకు సహకారం అందిస్తామని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ , వెంకటేశ్వర్లు, రామ్మోహన్, రాము, సుజాత ,సుధాకర్, రామచంద్రయ్య, ముబిన్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కై సిపిఎం పోరుబాట

చిట్యాల మార్చ్ 04(సాక్ష్యం)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి సిపిఎం పోరు బాట చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా,మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నేటి నుంచి గ్రామ, గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోతున్న వరి పొలాలు, మంచి నీటి సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు వంటి తదితర సమస్యల పై సర్వే చేపట్టినట్లు చెప్పారు.సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, పార్టీ సీనియర్ నాయకులు పామును గుళ్ళు అచ్చాలు, పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, పంది నరేష్, కోనేటి రాములు, కందగట్ల గణేష్,నకిరేకంటి రాములు, లింగస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గోవిందనామస్మరణతో మారుమ్రోగిన ఆలయం

### ఘనంగా వేంకటేశ్వరస్వామి దశమ బ్రహ్మోత్సవాలు..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 04,(సాక్ష్యం న్యూస్ )



,మణుగూరు సింగరేణి ఏరియా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దశమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలము, శాంతి మంత్రపాఠము, శాత్తుమూర్తే, సుదర్శహోమము, నిత్యహవనము, మహాపూర్ణాహుతి, చక్రస్నానము, తీర్థప్రసాదగోష్టి, తదీయారాధన మధ్యాన్నాము 12 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ ,సుమతి రాంచందర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు. ఆలయ



ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమోగింది.లోకకల్యాణార్థం భక్తుల యదోచిత సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మేళతాళాలతో, సన్నాయి ధ్వనులు. నృత్యాలు వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో పులకరించిపోయారు. అనంతరం ఆలయ కమిటీ వారు అందించిన తీర్థప్రసాద వితరణ భక్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు దంపతులు ,లక్ష్మీపతి గౌడ్ దంపతులు, శ్రీనివాస్ దంపతులు,ఏరియా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పూర్తిచేయాలి

## అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి

ములుగు ప్రతినిధి మార్చి 04 (సాక్ష్యం న్యూస్):
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి., అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుద్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ



చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హెూలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని, అలాగే అన్ని మండల కేంద్రము లలోని ఈద్గాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్టీ రహమతుల్లా బేగ్, హాజీ అబ్దుల్లాహ్ బిన్ అహ్మమద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, అబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకఆక్రమరవాణా అరికట్టి రెవెన్యూ పెంచాలి

## ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 04,(సాక్ష్యం న్యూస్ )
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ,రెవెన్యూ ని పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.మంగళవారం ఆయన మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు ప్రయాణించి ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల





మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి , చింతకుంట ఇసుకరీచులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్, టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని సూచించారు.ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమకార్యక్రమంలో తహ సిల్దార్ శ్రీనివాస్ , మైనింగ్ శాఖ అధికారి దినేష్ , సొసైటీ సభ్యులు ,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం...

**విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 04,(సాక్ష్యం న్యూస్ )
నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో , విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం అయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని



సూచించారు.జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన ఆకాంక్షించారు.

## కంటి ఆపరేషన్ల బ్రోచర్ను ఆవిష్కరించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 04,(సాక్ష్యం న్యూస్ ),





1075 కంటి ఆపరేషన్ల బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. మంగళవారం ఆయన మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంద పడకల ఆసుపత్రిని సందర్శించి, ఆస్పత్రిలో జరుగుతున్నటువంటి వైద్య సేవలను, అక్కడ ఏమి సమస్యలు ఉన్నాయో ఆ అవసరాలని అన్ని అడిగి, ప్రతి వార్డుని స్వయంగా పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం మణుగూరు ఏరియా ఆసుపత్రి నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు పినపాక భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఇటీవల మెగా కంటి వైద్య శిబిరం గిరిజన ప్రాంతమైన భద్రాచలంలో నిర్వహించారు. ఈ నేత్ర వైద్య శిబిరం సుమారు 102 రోజులపాటు నిర్విరామంగా జరిగిందన్నారు. 26 విడతలుగా పేషంట్లని సికింద్రాబాద్ తరలించాలని తెలిపారు.1075 కంటి ఆపరేషన్లు,ఇది ఒక రాష్ట్రస్థాయి రికార్డుగా ఆవిష్కరించబడుతున్న దన్నారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో ఏరియా హాస్పిటల్ సూపరెంట్ డాక్టర్ సునీల్,ఆర్ఎంఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, నేత్ర వైద్యాధికారి సంజీవరావు, ఏరియా హాస్పిటల్ వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్స్, పారామెడికల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# యునోస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

## ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి మార్చి 04 (సాక్ష్యం న్యూస్ ) :
యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతొ కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉ ందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్



ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ, తదితరులు పాల్గొన్నారు.

# బి టి పి ఎస్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి: చందా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 04,(సాక్ష్యం న్యూస్) ,
బీటీపీఎస్ భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ చందా లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్





జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో మణుగూరు, పినపాక మండలాల లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలన్నారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ కూడా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులైన ఆదివాసులకు న్యాయం జరగలేదన్నారు. ఆదివాసీల భూములలో ఇతరుల పేర్లు పహానిలో ఎక్కించి వీఆర్వో నుండి తహసిల్దార్ వరకు కుమ్మక్కై పెద్ద మొత్తంలో దాదాపు రూ రూ.400 వందల కోట్లు కాజేసి ఆదివాసీలకు మొండిచెయ్యి చూపించారన్నారు.మణుగూరు మండలం, రామానుజవరం రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు 853 లో సుమారు 1250 ఎకరాల ఆదివాసి భూములను రికార్డులు మార్చి ఆదివాసులకు అన్యాయం చేశారని తెలిపారుప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి దోషులను శిక్షించి ,సొమ్మును రాబట్టి ఆదివాసీలకు 1/70 చట్టం ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం లో పూనెం జయగోపాల్, చిడెం నాగేశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు కుంజా వెంకటరమణ, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగొగ్గల ఆర్కే దొర, పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను,మణుగూరు మండల అధ్యక్షులు పాల్వంచ వెంకటేశ్వర్లు, కుంజ నాగేశ్వరరావు, నాలి మహేష్, గౌతమి, ఏనిక ఉషారాణి, పూణెం విజయలక్ష్మి, కుంజా ఆదిలక్ష్మి, పొడెం నరసమ్మ, ఏనిక మంగమ్మ, మునిగల శారద, ఏనిక రజిని, మడకం నాగమణి, ఊకే సమ్మక్క, కారం మమత, లక్కె స్వరూప, మడకం శ్రీను, కుంజ సూర్యం ,తదితరులు, పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చిత్రపటానికి క్షిరాభిషేకం

## మంత్రి సీతక్క చొరవతో జాతీయ రహదారికి మోక్షం

## జేసీబీ సహాయంతో రోడ్ మరమ్మతులు

ములుగు ప్రతినిధి మార్చి 04(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత మంత్రి సీతక్క కృషితో నాయకులు,వాహనదారులు, ప్రజలు, సీతక్కకి పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి మరమ్మతులు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా



తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు సహకరించిన మంత్రి సీతక్క కి,తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం చేశారు .మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ. 25 ఏళ్ల తరువాత తెరుచుకున్న రోడ్డు,పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తరువాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. 2001 లో నక్సల్స్ పోలిస్ స్టేషను పై దాడి చేసి ఐదుగురూ అమరులయ్యారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుండి ఉండటంతో, మందుపాతర్లను, ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేసారు. అప్పటి నుండి దాదాపుగా ఇరవై అయిదు ఏళ్ల తరువాత మార్గం సుగమైంది. దీంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు. మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, నాయకులు గంపల శివ. కన్నాయిగూడెం మండల అప్సర్ పాషా,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,దేవులపల్లి విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ, జిల్లా మహిళా ఉ పాధ్యక్షురాలు కట్కూరి రాధికా,గికూరు భాగ్య,,ఈసం నర్సయ్య,,వంగపండ్ల రవి,నగవత్ కిరణ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# తలకు బలమైన గాయంతో వ్యక్తి మృతి

చిట్యాల మార్చ్04(సాక్ష్యం):
చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో మాదరబోయిన ముత్యాలు(54) తలకు బలమైన గాయం కావడంతో మరణించడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు కూలి పని చేసేవాడు ఆరోగ్యం బాగోలేక గత రెండు రోజులుగా ఇంటి వద్దనే ఉ ంటున్నాడు ఇంటి పక్కన ఉన్న శ్రీశైలము మృతుని భార్యకు ఫోన్ చేసి మి భర్తకు తలకు బలమైన గాయం కావడంతో ఇంట్లో చనిపోయి ఉన్నాడని చెప్పగా మృతుని భార్య ఇంటికి వచ్చి



చూడగా భర్త తలకు బలమైన గాయం ఉండడంతో తన భర్త ఆరోగ్యం బాగా ఉ ండకపోవడంతో కళ్ళు తిరిగి కిందపడి చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.మృతుడి భార్య మాదరబోయిన లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ ధర్మ తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ..: ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 04,(సాక్ష్యం న్యూస్),
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు వంద పడకల ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ వైద్యం సరిగ్గా అందుతుందా, మందులు ఇస్తున్నారా, వైద్యులు



అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు



లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉ పయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు.ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త పరీక్ష కేంద్రం, స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ,తదితరులు,పాల్గొన్నారు.

## తిరుమలలో మరోమారు చిరుత సంచారం

### అప్రమత్తంగా ఉండాలని భక్తులకు హెచ్చరిక

తిరుమల,మార్చి4(సాక్ష్యం): తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం రాత్రి తిరుపతి జూ పార్కు రోడ్డులో చిరుత సంచరించింది. వేకువజామున ఒంటిగంట సమయంలో గాలిగోపురం సమీపంలోని మెట్ల మార్గంలో సంచరించింది. నడక మార్గంలోకి వచ్చి.. పిల్లిని వేటాడి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సీసీ కెమెరా దృశ్యాలను చూసి దుకాణదారులు షాక్ అవుతున్నారు. చిరుత సంచారం సమాచారంపై మెట్ల మార్గం వద్ద దుకాణదారులు ఫారెస్ట్, టీటీడీ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీ చేయగా.. చిరుత జాడ ఎక్కడా కనిపించలేదు. టీటీడీ అధికారులు నడక మార్గంలో భక్తులను అలెర్ట్ చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకే 12 ఏళ్ల లోపు చిన్న పిల్లలను నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిని ఇచ్చారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు. చిరుత సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనలు గురవుతున్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం పోటీ

### బాబు,లోకేశ్‌లతో ఆశావహుల భేటీ

అమరావతి,మార్చి4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత్తం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఐదుస్థానాలకు అనేకులు పోటీ పడుతున్నారు. ఇందులో జనసేన నేత నాగబాబుకు ఓ సీటు ఖాయమని ప్రచారం సాగుతోంది. సిఎం చంద్రబాబుతో చర్చల సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు బాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీల కోసం తెలుగు దేశం పార్టీలోని సీనియర్ నేతలంతా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఎమ్మెల్యే ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొడుతూ హంగామా చేస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబుతో కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఇస్తామనీ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంను కొమ్మాలపాటి భేటీ కావడం..చర్చ జరుగుతోంది. మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా.. జనసేన నుంచి నాగబాబు పేరు ఇప్పటికే ఫిక్స్ అయ్యింది. వంగవీటి మోహనరంగా పేరు కూడా ఎమ్మెల్సీగా ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురం టీడీపీ నేత ఎస్ వి ఎస్ వర్మకు కూడా ఎమ్మెల్సీ ఖాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. అంటే.. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. 4 స్థానాలకు అభ్యర్థుల పేర్లు అనధికారికంగా ఖరారయ్యాయి. మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడుకు మరోమారు ఎమ్మెల్సీ ఇస్తారా అన్నది అనుమానంగా ఉంది. ఆయనకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. నామినేషన్ల స్వీకరణకు మార్చి 10 చివరి తేదీ. మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మార్చి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం

గుంటూరు,మార్చి4(సాక్ష్యం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరఫున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,135. ఇందులో 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదు

### మండలిలో స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి



అమరావతి,మార్చి4(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడగడం ఒక వింత పరిస్థితి అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. సభ్యుల ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి సమాధానం ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. గత కౌన్సిల్ సమావేశాల నుంచి పదే పదే సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. వారు పెంచిన విద్యుత్ చార్జీలకు వారే ధర్నాలకు పిలుపునిస్తున్నారు, వాళ్లే ప్రశ్నలు వేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2023-24 లోనే 15 వేల కోట్ల భారాలు వేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడిదారులను తరిమికొట్టారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ ఎ÷-లాంట్లను గత టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని చూస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ షట్ డౌన్ చేసింది. విద్యుత్ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘటన వైసీపీది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సొంతగా తయారీపై దృష్టి పెట్టింది. రైతులకు పగటి పూట కరెంట్ ఇచ్చేందుకే కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు, పెంచదు' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# గతంలో ఎప్పుడూ ఇలా విసిలను బెదరించలేదు

## సభలో ఆధారాలు చూపినా చర్చకు ముందుకు రాలే

## మండలిలో ప్రభుత్వం తోకముడించదన్న విపక్షనేత బొత్స

అమరావతి,మార్చి4: రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై విచారణకు సవాల్ చేసిన ప్రభుత్వం తీరా మండలిలో ఆధారాలు చూపగానే తోకముడిచిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్దమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్ర్యం



వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. గవర్నర్ నియమించిన విసిలని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు. తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు.
వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం. ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం అన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ అనేది ఈ రాష్ట్రానికి జీవనాడి. ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పగానే వైఎస్సార్ గుర్తుకు వస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లతో నిర్మించిప్పుడే విద్యుత్ ఉత్పత్తి, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు నీరు, ఉత్తరాంధ్రకు తాగునీరు అందుతాయి. కానీ ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తోంది. పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రమే నిర్మించి ఇవ్వాలి. కానీ చంద్రబాబు మాత్రం తన స్వలాభం కోసం కాంట్రాక్టర్ల కోసం తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారు. చివరికి పోలవరం ఎత్తుపైన కూడా చంద్రబాబు రాజీ పడుతున్నారు. రికార్డులను పరిశీలిస్తే ఇందులో వాస్తవాలు బయటపడతాయి. దీనిపై వివరణ ఇవ్వాలని మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ ప్రభుత్వం నుంచి దీనిపై సూటిగా సమాధానం రాలేదు. పోలవరం ఎత్తును తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని అర్థమవుతోంది. వైఎస్సార్‌సీపీగా దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేనేత కార్మికులను గాలికి వదిలేసింది. దీనిపై మండలిలో ప్రశ్నిస్తే శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారంటూ మాపై ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోంది. బీసీల గురించి మాట్లాడితే ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేస్తారా? చేనేత కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్ల నిధిని పెడతానని మోసం చేసిన ఘనత చంద్రబాబుది. 2019-24 మధ్య వైయస్ఆర్ నేతన్న నేస్తం కింద రూ.960 కోట్లు నేతన్నలకు ఇచ్చాం. రూ.1396 కోట్లు వారి పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. కానీ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంటూ అంకెల గారడీతో ప్రచారం చేసుకుంటోంది. తమకు అనుకూలమైన మాధ్యమాల్లో లేనిది ఉన్నట్లుగా చాటుకుంటోంది. బలహీనవర్గాల విషయంలో న్యాయం చేయకపోగా వారిని కించపరిచేలా మాట్లాడుతున్నారు. సంక్షోభంలో ఉన్న విద్యుత్ డిస్కామ్ లు వాటిని కాపాడటానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 47వేల కోట్లు ఖర్చు పెట్టింది. ట్రూఅప్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన రూ.15 వేల కోట్ల ప్రభారాన్ని ప్రభుత్వమే భరించాలి.
2014-19 లో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పుల్లో కనీసం మూడోవంతు కూడా మా హయాంలో చేయలేదు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడా మా పార్టీ అభ్యర్థులు పోటీ చేయలేదు. కూటమి నిలబెట్టిన అభ్యర్థులకు మేం వ్యతిరేకమని మాత్రమే చెప్పాం. ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. రిగ్గింగ్‌లు, డబ్బు పంపిణీ, అధికార దుర్వినియోగంతో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారు. ఉత్తరాంధ్రలో రఘువర్మ తమ అభ్యర్థి అంటూ కూటమి నేతలు ప్రచారం చేసుకున్నారు. ఇప్పుడు ఆయనక బదులు గెలిచిన శ్రీనివాసులు నాయుడిని తమ అభ్యర్థి అంటూ చెప్పుకోవడం దారుణం. ఎవరికో పుట్టిన పిల్లవాడిని తమ కొడుకు అని చెప్పుకుంటున్నట్లుగా ఉందన్నారు.

### ఎవ్వరినీ బెదిరించాల్సిన అసవరం లేదు

#### మండలిలో చర్చ సందర్భగా లోకేశ్ స్పష్టీకరణ
#### ఆధాఆలు చూపినా వియరణ లేదన్న బొత్స

అమరావతి,మార్చి4(సాక్ష్యం): వీసీల రాజీనామా అంశంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్‌ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 'రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్‌రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాలి÷డ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాలి÷డ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

## ఎమ్మెల్సీ ఫలితాలపైనా మాట మారిస్తే ఎలా

### మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు

విశాఖపట్టణం,మార్చి4(సాక్ష్యం): ఏపీలో ఎమ్మెల్సీ ఫలితాల తర్వాత మాట మార్చడానికి కూటమి నేతలకు సిగ్గులేదా అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం అంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ మంత్రులు, నేతల ప్రకటనలు చూసి ఆశ్చర్యం వేసింది. రఘువర్మ ఓటమి తరువాత మాకు సంబంధం లేదని అచ్చెన్నాయుడు చెబుతున్నారు. కూటమి నేతలకు మాట మార్చడానికి సిగ్గు లేదా?. ప్రభుత్వ పని తీరుకు ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం నిదర్శనం. విద్యాశాఖకు మంత్రిగా సీఎం కుమారుడు లోకేష్ ఉన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారు. ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఫలితాలు నిదర్శనం. రిగ్గింగ్‌కు పాల్పడి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం. కూటమి తరపున మా అభ్యర్థి రఘు వర్మ అని అనేక సార్లు కూటమి నేతలు చెప్పారు. ఎన్నికల్లో



ఎప్పుడూ శ్రీనివాసుల నాయుడు తమ అభ్యర్థి అని కూటమి నేతలు ప్రకటించలేదు. శ్రీనివాసుల నాయుడు కూడా కూటమి తనకు మద్దతు ప్రకటించలేదని స్పష్టం చేశారు. బాబాయి ఏమో.. శ్రీనివాసుల నాయుడు అంటున్నారు.. అబ్బాయి ఏమో.. రఘువర్మ అంటున్నారు. అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు చెప్పిన దాంట్లో ఎవరి మాట నిజం. ఎవరికో పుట్టిన బిడ్డకు మీరు పేరు పెట్టవద్దంటూఎద్దేవా చేశారు.కూటమి పాలనలో రిషికొండ బీచ్‌కు అన్యాయం జరిగింది. ప్రభుత్వ నిర్వాకం వల్ల బ్లూఫ్లాగ్‌ను బీచ్‌లో నుంచి తొలగించారు. ప్రభుత్వం చేతగాని చర్యలు వలన ఉత్తరాంధ్ర జిల్లాలు నష్టపోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ దూరంగా ఉంది అని చెప్పుకొచ్చారు.

## వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి నుంచే పోటీచేస్తా

### టీడీపీ మహిళా నేత సుధారెడ్డి

చిత్తూరు,మార్చి4(సాక్ష్యం): వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి నుంచే తాను పోటీ చేస్తా అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి, టీడీపీ మహిళా నేత సుధారెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి చంద్రగిరి రెండు స్దానాలు అవుతాయిని, ఖచ్చితంగా తాను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై పోటీ చేస్తానన్నారు. అవీనితి చేసిన చెవిరెడ్డి చట్టప్రకారం జైలుకు పోతాడన్నారు. చెవిరెడ్డి, ఆయన సతీమణి ఆస్తుల వివరాలను ఇంటింటికి కరపత్రాలు చేసి పంచుతానని హెచ్చరించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద చెవిరెడ్డికి సుధారెడ్డి బహిరంగంగా ఫోన్ చేయగా.. ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మీడియాతో మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సుధారెడ్డి సవాల్ విసిరారు. 'వచ్చే ఎన్నికలలో చంద్రగిరి నుంచే పోటీ చేస్తా. వచ్చే ఎన్నికల నాటికి చంద్రగిరి రెండు స్దానాలు అవుతాయి. ఖచ్చితంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపైనే నేను పోటి చేస్తాను. చంద్రబాబు గారు ఖచ్చితంగా మహిళగా నాకు అవకాశం ఇస్తారు. అవీనితి చేసిన చెవిరెడ్డి చట్టప్రకారం జైలుకు పోతారు. గత ఐదేళ్ళుగా ఆడవాళ్ళను అవమానిస్తూ వైసీపీ రాజకీయం చేసింది. ఎమ్మెల్యే నానిని ఎదుర్కొనే దైర్యం లేక నామిద ఆరోపణలు చేశారు. చెవిరెడ్డి, ఆయన సతీమణి ఆస్తుల వివరాలను ఇంటింటికి కరపత్రాలు చేసి పంచుతాను. వైసీపీ సోషల్ మిడియాలో నామిద పోస్టర్లు వేయించావు. యాభై లక్షలు లంచం తీసుకున్నానని ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలు ఉంటే బయట పెట్టు' అని సవాల్ విసిరారు. ఐదేళ్ళుగా మఠం భూములను చెవిరెడ్డి దోచుకున్నాడు. మగవాళ్లు, మగవాళ్లతో పోరాటం చేయాలి. నాని మీద రాజకీయం చేయలేక.. మహిళలైన నామిద ఆరోపణలు చేస్తున్నాడు. ఎన్నికల అఫిడవిట్లో చెవిరెడ్డి ఆస్తులను తప్పుగా చూపించారు. రేపటి నుండి చెవిరెడ్డి అవినీతి పోరాటం చేస్తాను. ముప్పై సంవత్సరాలుగా చంద్రగిరి గెలవకపోయినా.. నియోజకవర్గ కార్యకర్తల పార్టీ కోసం పనిచేశారు. చంద్రబాబు పెట్టిన బిక్షతో నీకోడుకు బయట తిరుగుతున్నాడు. చెవిరెడ్డి లెక్కల మొత్తం ఆధారాలతో బయటకు తీస్తాం' అని టీడీపీ మహిళా నేత సుధారెడ్డి ÷ర్ అయ్యారు.

## జగన్ ప్రభుత్వంపై విషం చిమ్మే యత్నం

### మండలిలో బడ్జెట్ చర్చలో కుంభ రవిబాబు

అమరావతి,మార్చి4(సాక్ష్యం): టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతి సందర్భంలోను గత ప్రభుత్వ విధ్వంసం అంటూ ప్రజల మనస్సుల్లో కాలకూట విషం నింపే ప్రయత్నం చేస్తోందని.. ఎవరిది విధ్వంసం అనేది ప్రజలకు తెలుసునని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు నిప్పులు చెరిగారు.బడ్జెట్‌పై మండలిలో చర్చ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దు?రష్ప్రచారాలను తూర్పారబట్టారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన ప్రగతిని అంకెలు, రుజువులతో సహా వివరించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని రవిబాబు అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, కూటమి నేతలు కలిసి రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్‌తోపాటు అనేక హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఎప్పటిలాగే తన మేనిఫెస్టోను ఏ చెత్తబుట్టలో వేశారో ప్రజలు గమనిస్తున్నారు. విశాల తీర ప్రాంతాన్ని వినియోగించుకుని ఏడు పోర్టులు నిర్మించి రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయడం విధ్వంసమా? ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు విప్లవాత్మక చర్యలు తీసుకోవడమే విధ్వంసమా? ఇక కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా రూ.32వివేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాథమిక విద్యలో మౌలిక వసతులు కల్పించడం విధ్వంసమా? నవరత్నాల ద్వారా డీబీటీ పద్ధతిలో రూ.2.70 లక్షల కోట్లకు పైగా ప్రజల ఖాతాలకు నేరుగా జమ చేయడం



విధ్వంసమా? ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనం నుంచి ధాన్యం సేకరణ వరకు సేవలు అందించడం విధ్వంసమా? ఏకంగా 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మాణం చేపట్టడం విధ్వంసమా? 2.36 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే అందించడం విధ్వంసమా?.. లేక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్జడెట్‌లో కోతవిలు పెట్టిన చంద్రబాబు విధ్వంవిసవికారుడా? ఎవవిరు విధ్వంసకారుదు? ఎవరు విధ్వంసం సృష్టిస్తున్నారో అనేది ప్రజలు ఇప్పటికే గుర్తించారు. టీడీపీ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్ ఆర్థిక అరాచకాన్ని సృష్టిస్తే.. అందులోంచి బయవటకు రావడానికి చంద్రబాబు అధ్యక్షతన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర వ్యవస్థను గాడిలో పెట్టేలా రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ పెట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ అరాచకాలను సరిదిద్దడానికి చంద్రబాబు సమీక్షలు పెడితే ఐదేసి గంటలు పడుతోందన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ విజయోత్సవాలు

### మరో ఇద్దరి గెలుపుతో టిడిపికి తిరుగు లేదన్న లోకేశ్

అమరావతి,మార్చి4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువగా రెడ్‌బుక్‌పైనే చర్చ సాగుతోంది.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటూ వైసీపీ విమర్శిస్తోంది.. అయితే, రెడ్‌బుక్‌పై



మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారా లోకేష్.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెడ్ బుక్ తన పని తాను చేసుకువెళ్తుందన్నారు.. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునే ప్రక్రియ స్టార్ట్ అయ్యిందన్నారు.. అయితే, ఎవరినో వదిలేస్తాం అనే ఆలోచన మాత్రం వద్దు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు లోకేష్..ఇక, ఈవీఎం అయినా బ్యాలెట్ అయిన గెలుపు కూటమిదే అన్నారు. 9 నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది.. ఇప్పుడు 9 నెలల పాలనలో సీఎం చంద్రబాబు విజయం సాధించారు.. భారీ మెజారిటీతో గెలిస్తేనే గెలుపు అని నేను ఆనాడే చెప్పాను.. ఇంకో ఇద్దరు నాయకులు మండలికి వస్తున్నారు. కౌన్సిల్ లో ఉన్న మొత్తం 5 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను అన్నింటినీ టీడీపీ కైవసం చేసుకుంది. భారీ మెజారిటీతో ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకి, గెలుపు కోసం కష్టపడిన ఎమ్మెల్యేలకు, కూటమి నేతలకు, నా ప్రాణ సమానమైన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పులివెందుల ఎమ్మెల్యే వన్ డే ఎమ్మెల్యే.. డిపాజిట్ రాదని కనీసం పోటీకి కూడా పెట్టలేదని ఎద్దేవా చేశారు.. జగన్ చేస్తున్న పనులకు, కొత్త పేరు పెట్టాం.. 'వన్ డే ఎమ్మెల్యే'.. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కోసం, ఒక రోజు అసెంబ్లీకి వచ్చి హడావిడి చేసి బెంగళూరు పారిపోతాడు అంటూ సెటైర్లు వేశారు మంత్రి నారా లోకేష్.



# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్లో టీమిండియా ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఆదివారం జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు చేరుకుంది. 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు 48 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది

- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ
- 4 వికెట్ల తేడాతో ఘన విజయం
- అర్ధ శతకంతో రాణించిన కోహ్లి
- ఆసీస్‌ను కంగారెత్తించిన భారత బౌలర్లు

. విరాట్ కోహ్లీ 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో బెన్ ద్వార్షిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ కాకుండా అక్షర్ పటేల్ 27, శ్రేయాస్ అయ్యర్ 45, కెప్టెన్ రోహిత్ శర్మ 28 పరుగులు చేయగా, శుభ్మాన్ గిల్ 8 పరుగులు చేసి ఔటయ్యాడు. అక్షర్ ను నాథన్ ఎల్లిస్ బౌలింగ్ లో బౌల్డ్ చేయగా, శ్రేయాస్ ను ఆడమ్ జంపా బౌలింగ్ లో బౌల్డ్ చేశాడు. కొన్నోలీ బౌలింగ్‌లో రోహిత్ కూపర్ ఎల్బీగా వెనుదిరిగాడు. అంతకుముందు ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ 96 బంతుల్లో 73 పరుగులు చేశాడు. అలెక్స్ కారీ 61 పరుగులు, ట్రావిస్ హెడ్ 39 పరుగులు చేశారు. భారత్ తరపున మహ్మద్ షమీ 3 వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి చెరో 2-2 వికెట్లు పడగొట్టారు. మ్యాచ్ లో టీమిండియా బౌలర్లు అదరగొట్టారు. ఒక దశలో 300 పరుగులు చేసేలా కనిపించిన

వరుణ్ చక్రవర్తి, రవీంద్ర జడేజాలకు చెరో రెండు వికెట్లు లభించాయి. బ్యాటింగ్ కు దిగిన ఆస్ట్రేలియాకు

నెమ్మదిగా ఆడారు. అయితే కీలక సమయంలో లబుషేన్ అవుటయ్యాడు. ఆ వెంటనే ఇంగ్లీస్ (11) కూడా



ఆసీస్ కు చివరి ఓవర్లలో కళ్లెం వేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (96 బంతుల్లో 73బీ 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ గా నిలిచాడు. అలెక్స్ క్యారీ (57 బంతుల్లో 61బీ 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో రాణించాడు. ట్రావిస్ హెడ్ (39) దూకుడుగా ఇన్నింగ్స్ ను ఆరంభించినా వరుణ్ చక్రవర్తికి బలయ్యాడు. భారత బౌలర్లలో మొహమ్మద్ షమీ 3 వికెట్లు తీశాడు.

ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాథ్యూ షార్ట్ స్థానంలో జట్టులోకి వచ్చిన కూపర్ (0) డకౌట్ అయ్యాడు. అయితే ఆ ఆనందం భారత బౌలర్లకు ఎంతో సేపు నిలవలేదు. హెడ్ హిట్టింగ్ మొదలు పెట్టాడు. ఎడాపెడా బౌండరీలు బాదాడు. దాంతో ఆసీస్ ఓవర్ కు 6 పరుగుల చొప్పున రన్ రేట్ ను మెయింటేన్ చేస్తూ ముందుకు సాగింది. అయితే వరుణ్ చక్రవర్తి డేంజరస్ హెడ్ ను అవుట్ చేశాడు. అనంతరం మార్నస్ లబుషేన్ (29)తో కలిసి స్మిత్ జట్టును ముందుకు నడిపాడు. వీరిద్దరు

పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో స్మిత్, అలెక్స్ క్యారీలు జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు సమయోచితంగా ఆడారు. 30 ఓవర్లు దాటాకా వీరిద్దరు హిట్టింగ్ చేశారు. ఫలితంగా ఆస్ట్రేలియా 300 పరుగులు చేసేలా కనిపించింది. అయితే స్మిత్ ను షమీ అవుట్ చేశాడు. ఆ వెంటనే సిక్సర్ కొట్టి ఊపుమీద కనిపించిన మ్యాక్స్ వెల్ (7)ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చివర్లో అలెక్స్ క్యారీ అవుటవ్వడంతో ఆస్ట్రేలియా 264 పరుగులకు పరిమితం అయ్యింది.



## అయ్యర్ బ్యాట్‌పై 'రోహిత్' పేరు

ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ ఆఖరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజయంలో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. జట్టు 30-3 తో కష్టాల్లో ఉన్న దశలో బ్యాటింగ్‌కు వచ్చిన అయ్యర్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ (79 పరుగులు)తో ఆకట్టుకున్నాడు. అక్షర్ పటేల్‌తో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఫిఫ్టీ తర్వాత అయ్యర్ తన బ్యాట్ పైకి చూపుతూ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. అయ్యర్ సంబరాలు చేసుకున్న సమయంలో అతడి బ్యాట్‌పై ఉన్న ఓ పేరు కెమెరా కంటికి చిక్కింది. అతడి బ్యాట్ హ్యాండిల్ కింద స్పాన్సర్ స్టిక్కర్ ఉంది. ఆ స్టిక్కర్‌పై చిన్నగా ఆరెంజ్ రంగుతో 'హిట్‌మ్యాన్' అని రాసి ఉంది. 'హిట్ మ్యాన్' అనేది క్రికెట్‌లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిక్‌నేమ్. అయితే రోహిత్ అంటే అయ్యర్‌కు బాగా గౌరవం అని, ఎంతలా కెప్టెన్‌ను ఫాలో అవుతాడోనని ఇలా చూపించాడంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. రోహిత్ వాడే బ్యాట్‌కు స్పాన్సర్‌షిప్ ఇచ్చేది కూడా అదే కంపెనీ. అలాగే అతడి బ్యాట్‌పై సేమ్ అలాగే హిట్‌మ్యాన్ అని రాసి ఉంటుంది. అయితే సదరు స్పాన్సర్ అలాంటి బ్యాట్లను 'హిట్‌మ్యాన్' ఎడిషన్ పేరుతో తమ వెబ్ సైట్‌లో అమ్ముతుంటుంది. ఈ బ్యాట్ల ధర రూ.50 వేల నుంచి లక్ష దాకా ఉంటుంది. మరి ఈ ఇన్నింగ్స్ లో అయ్యర్ అలాంటి ఎడిషన్ బ్యాట్‌తో బరిలోకి దిగాడా లేదా నిజంగానే రోహిత్ బ్యాట్ తీసుకున్నాడా? అనేది స్పష్టత లేదు. కానీ, అయ్యర్ సెలబ్రేషన్స్ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, భారత్ 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 250 పరుగుల లక్ష్య ఛేదనలో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టీమ్‌ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఏకంగా 5 వికెట్లు నేలకూల్చి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు.

## గిల్, జడేజాతో అంపైర్ గొడవ!..

సెమీఫైనల్ మ్యాచ్ లో అంపైర్ల ప్రవర్తన కాస్త తేడాగా అనిపిస్తోంది. భారత ఆటగాళ్లతో అంపైర్ ప్రవర్తిస్తోన్న తీరు సరిగ్గా లేదు. ప్రతీ విషయంలో మనోళ్లతో వాదిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ కు దిగిన ఆసీస్ లో ట్రావిస్ హెడ్.. భారత బౌలర్లపై దూకుడుగా ఆడాడు. బౌండరీలు, సిక్సర్లతో కాసేపు హెూరెత్తించాడు. దీంతో ఆసీస్ బలమైన పునాది వేసేలానే కనిపించింది. అతడు ఇలానే దూకుడు కొనసాగిస్తే భారత్ కు కాస్త ప్రమాదమే అనిపించింది. ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్ శర్మ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని రంగంలోకి దించగా.. అతడు వచ్చీ రాగానే 9వ ఓవర్లో రెండో బంతికే హెడ్ ను పెవిలియన్ పంపాడు. హెడ్ భారీ షాట్ కు ప్రయత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. గాల్లోకి ఎగిరిన హెడ్ బంతిని.. లాంగ్ ఆన్ లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ పరిగెత్తుకుంటూ వచ్చి క్యాచ్ పట్టి ఔట్ చేశాడు. దీంతో 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాది 39 పరుగులు చేసిన హెడ్.. రెండో వికెట్ గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ పట్టిన క్యాచ్ పై అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ కాస్త అసహనం వ్యక్తం చేసినట్లు కనిపించింది. వెంటనే గిల్ ను పిలిచి స్మాల్ వార్నింగ్ ఇచ్చినట్లు వీడియోలో అర్థమైంది. ఇద్దరి మధ్య కాసేపు కన్వర్జేషన్ జరగడం క్యాచ్ విషయంలో అంపైర్ అసంతృప్తిగా ఉన్నట్లు అనుమానాలకు దారీ తీసింది. బంతిని ఎక్కువ సేపు చేతుల్లోనే ఉంచుకోని, పూర్తి నియంత్రణ వచ్చిన తర్వాతే వదిలేయాలని సూచించినట్లు తెలుస్తోంది.



మరోవైపు ఇదే మ్యాచ్ లో జడేజా.. తాను బౌలింగ్ చేసే లెఫ్ట్ హ్యాండ్ అరచేతికి బ్యాండ్ కట్టుకుని ఆడాడు. అయితే అంపైర్ ఇల్లింగ్.. మరోసారి జడేజా దగ్గరికి వచ్చి చేతికి ఉన్న టేప్ తీసేయాలని పట్టుబట్టాడు. కాసేపు ఇద్దరి మధ్య చర్చ సాగింది. ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దగ్గరికి ఏదో సర్దిచెప్పారు. దీంతో జడేజా బ్యాడ్జ్ ను తీసేసి ఆడాడు. అదే బ్యాండ్ రైట్ హ్యాండ్ కు ఉన్నట్లైతే ఎటువంటి ఇష్టూ ఉండేది కాదేమో అన్నట్టుగా కామెంట్లు వచ్చాయి. అలా అంపైర్ రెండు సార్లు భారత ఆటగాళ్ల విషయంలో వాదనకు దిగడంతో వారిపై విమర్శలు వస్తున్నాయి.



## సిరాజ్‌తో మహిరా శర్మ డేటింగ్..

టీమ్ ఇండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ చుట్టూ ఈ మధ్య కాలంలో వార్తలు ఎక్కువే విన్పిస్తున్నాయి. సినిమా రంగానికి చెందిన ఒకరిద్దరితో సిరాజ్ ప్రేమాయణం అంటూ సోషల్ మీడియా కోడై కూస్తోంది. మొన్న ప్రముఖ గాయని ఆశా భోస్లే మనవరాలు..ఇవాళ బాలీవుడ్ నటి మహిరా శర్మ. ఈ మధ్య కాలంలో మొహమ్మద్ సిరాజ్ ప్రేమాయణం వార్తలు విన్పిస్తున్నాయి. ఇటీవలే ప్రముఖ గాయని ఆశా భోస్లే మనవరాలు, సింగర్ జనై భోంస్లేతో సిరాజ్ డేటింగ్ అంటూ గట్టిగానే సోషల్ మీడియా పుకార్లు లేపింది. ఈ పుకార్లు ఎంతగా వైరల్ అయ్యాయంటే అటు మొహమ్మద్ సిరాజ్, ఇటు జనై భోస్లే ఇద్దరూ స్పందించాల్సి వచ్చింది. ముంబైలో జరిగిన జనై భోస్లే పుట్టినరోజు వేడుకలకు సిరాజ్ హాజరైన ఫోటోలతో నెటిజన్లు రెచ్చిపోయారు. జనై తనకు సోదరి లాంటిదని సిరాజ్, సిరాజ్ తనకు సోదరుడని జనై ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా క్లారిటీ ఇచ్చాకే ఈ పుకార్లకు చెక్ పడింది. ఇప్పుడు కొత్తగా మరో బాలీవుడ్ నటి మహిరా శర్మతో మోహమ్మద్ సిరాజ్ డేటింగ్ అంటూ మళ్లీ కథనాలు ప్రచారమౌతున్నాయి. మహిరా శర్మ పోస్ట్‌కు మొహమ్మద్ సిరాజ్ లైక్ కొట్టడం, ఇన్‌స్టాలో ఫాలో అవడంతో నెటిజన్లు ఎఫైర్ అంటూ మొదలెట్టేశారు. బాలీవుడ్ బ్యూటీ మహిరా శర్మతో సిరాజ్ ప్రేమలో ఉన్నాడంటూ పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇద్దరూ కొద్దిరోజులుగా డేటింగ్‌లో ఉన్నారని ఈ ఇద్దరి సన్నిహితులు చెప్పారంటూ ఇంగ్లీష్ వెబ్‌సైట్ బయటపెట్టింది.

ఈ వార్తలపై ఇప్పుడు మహిళా శర్మ స్పందించింది. ఈ విషయంలో చెప్పేందుకేమీ లేదని, ఎవరితో డేటింగ్ చేయడం లేదని మహిరా శర్మ తెలిపింది. ఫ్యాన్స్ ఎవరికి ఎవరితోనైనా రిలేషన్ పెట్టగలరని వ్యాఖ్యానించింది. గతంలో తాను పనిచేసిన కొందరు నటులతో కూడా ఇలానే ఎఫైర్స్ ప్రచారం చేశారని స్పష్టం చేసింది. అందుకే తాను ఇలాంటి పుకార్లను పట్టించుకోనని చెప్పుకొచ్చింది. అటు మహిరా శర్మ సైతం ఈ రూమర్లను ఖండించింది.

## ద్రవిడ్ ఆల్ టైమ్ రికార్డ్ బ్రేక్ చేసిన కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న కీలక సెమీ ఫైనల్ పోరులో అదరగొట్టాడు. ఈ కీలక పోరులో అతడు బ్యాటర్ గా కాకుండా ఫీల్డర్ గా ఓ మైలురాయిని అందుకున్నాడు. ఓ అదిరే క్యాచ్ తో రాహుల్



ద్రవిడ్ ను అధిగమించి సరికొత్త రికార్డ్ సెట్ చేశాడు. రవీంద్ర జడేజా బౌలింగ్ వేసిన 27వ ఓవర్ లో చివరికి బంచికి జోష్ ఇంగ్లిస్ (11) ఔటయ్యాడు. అతడు బాదిన బంతి నేరుగా కవర్స్ లో ఫీల్డింగ్ చేస్తున్న విరాట్ చేతికి చిక్కింది. తద్వారా కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక క్యాచులు అందుకున్న భారత ప్లేయర్ గా నిలిచాడు. ఈ క్యాచ్ తో అతడు ఇప్పటి వరకు 335 క్యాచులు అందుకున్నాడు. అలానే 334 క్యాచులతో ఉన్న రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. మైదానంలో ఎంత దూకుడుగా ఆడతాడో, తన ఫన్నీ చర్యలతో అంతే ఎంటర్‌టైన్మెంట్ కూడా చేస్తాడు విరాట్ కోహ్లీ. తాజాగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న తొలి సెమీ ఫైనల్ లో మరోసారి డ్యాన్సర్ అవతారం ఎత్తాడు. తన డ్యాన్సింగ్ మూమెంట్స్‌తో అభిమానులను అలరించాడు. మైదానంలో తనకిష్టమైన భాంగ్రా డ్యాన్స్ చేసి ఫ్యాన్స్ ను ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారాయి. ఫ్యాన్స్ వీటిని చూసి ఫుల్ ఖుషి అవుతున్నారు.

## రిషభ్ పంత్ కు బెస్ట్ 'కమ్ బ్యాక్ ఆఫ్ ది ఇయర్' అవార్డు!



టీమ్‌ఇండియా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ అరుదైన ఘనత సాధించాడు. ప్రతిష్టాత్మక లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ - 2025లో 'కమ్ బ్యాక్ ఆఫ్ ది ఇయర్' పురస్కారానికి నామినేట్ అయ్యాడు. భారత క్రికెటర్లలో పంత్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ ఒక్కడే ఈ అవార్డుకు నామినేట్ కావడం విశేషం. ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ నగరంలో ఈ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. రిషభ్ పంత్ 2022, డిసెంబరు 30న కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడి మోకాలికి తీవ్ర గాయం కావడం వల్ల శస్త్రచికిత్స కూడా చేశారు. అతను పూర్తిస్థాయిలో కోలుకోవడానికి 14 నెలలు పట్టింది. 2024 ఐపీఎల్ సీజన్‌తో పంత్ తిరిగి గ్రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. ప్రస్తుతం రిషభ్ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్‌ఇండియాతో కలిసి దుబాయ్‌లో ఉన్నాడు. లీగ్ దశలో పంత్‌కు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం దక్కలేదు. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

## 'కింగ్స్టన్' ట్రైలరే ఇలా ఉంటే సినిమా ఇంకెంత అద్భుతంగా ఉంటుందో

తమిళ, తెలుగు భాషల్లో మార్చి 7న రిలీజ్ చేయబో తున్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో సోమవారం రాత్రి "కింగ్స్టన్" ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ వేడుకకు హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల, మరో డైరెక్టర్ వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్ రవిశంకర్ గెస్ట్ లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ 'కింగ్స్టన్' ట్రైలర్ స్టన్నింగ్ గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్ గా ఉన్నాయి. ఇలాంటి స్పెక్టాకులర్ విజువల్స్ అందించినందుకు డైరెక్టర్ కమల్ కు అభినందనలు. ట్రైలరే ఇలా ఉంటే, ఇంకా సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది. నేను ఈ మూవీ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను. 'కింగ్స్టన్' మూవీ మార్చి 7న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఇది ఫస్ట్ సీ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. సినిమా ఖచ్చితంగా బాగుండాలని, బాగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దివ్య మీరు తెలుగు చాలా బాగా మాట్లాడారు. మీలాంటి అమ్మాయిలు క్యూట్ క్యూట్ గా అలాంటి తప్పులు చేస్తే మాలాంటి అబ్బాయిలకి బాగా నచ్చుతుంది. మీ ఎఫర్ట్స్ కి మెచ్చుకోవాలి. నాకు బాగా క్లోజ్, ఫ్యామిలీ ఫ్రెండ్ అయిన మహేశ్వర్ రెడ్డి గారు ఈ మూవీని తీసుకున్నారు. ఈ సినిమా మంచి హిట్ అయ్యి, ఆయనకు బాగా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను.

ఇక హీరో జీవీ ప్రకాష్ విషయానికి వస్తే, నాదో చిన్న ప్రశ్న... మామూలుగా ఏడాదిలో నా సినిమా హీరోగా ఒక్కటి రిలీజ్ అయితే హ్యాపీ నేను. ఒక ఏడాదికి హీరోగా నీ సినిమాలు రెండు మూడు రిలీజ్ అవుతాయి. మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా సినిమాలు వస్తాయి. అందులో బ్లాక్ బస్టర్ సాంగ్స్, అవార్డులు వస్తూ ఉంటాయి. నువ్వు ఎలా మేనేజ్ చేస్తున్నావు? నీ సీక్రెట్ ఏంటి నాకు చెప్తే, నేను వెంకీ నేర్చుకుంటాము" అన్నారు నితిన్.

జీవీ ప్రకాష్ కుమార్ స్పందిస్తూ "ఎలాంటి సీక్రెట్స్ లేవు సార్. నేను రోజు పని చేస్తాను" అని చెప్పుకొచ్చాడు. "అంటే మేము పని చేయమా" అని సెటైర్ వేశారు నితిన్. "మీరు యాక్టింగ్ ప్రిఫర్ చేస్తారా లేదంటే మ్యూజిక్ నా?" అనే నితిన్ ప్రశ్నకు, "మీరు నన్ను ప్రిఫర్ చేసినప్పుడు మ్యూజిక్, షూటింగ్ ఉన్నప్పుడు యాక్టింగ్" అన్నారు జీవీ ప్రకాష్ కుమార్. "రాబిన్ హుడ్ బాగుందా? 'కింగ్స్టన్' బాగుందా? అనే ప్రశ్నకు, "మీరంతా ఉన్నప్పుడు రాబిన్ హుడ్ బావుంది. మీరు వెళ్లిపోయాక 'కింగ్స్టన్' బాగుంది" అని సరదాగా సమాధానం చెప్పారు.

"రాబిన్ హుడ్ మూవీకి మ్యూజిక్ బాగుందా? 'కింగ్స్టన్' కు బాగుందా? నీ మూవీకి బాగా కొట్టుకున్నావా?" అని నితిన్ అడగ్గా, "రాబిన్ హుడ్ మూవీ మ్యూజిక్కే స్పెషల్. కామెడీ యాక్షన్ పోర్షన్ అద్భుతంగా ఉంది. నేను ఇప్పటికే సినిమా చూశాను. ఈ మూవీ రిలీజ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాను. ఇందులో నితిన్ అద్భుతంగా నటించారు" అని చెప్పుకొచ్చారు జీవీ. "నేను ఈ మూవీ ఈవెంట్ కి నువ్వు పిలిచావనో, లేదంటే వెంకీ పిలిచాడనో రాలేదు. నేను వస్తే నువ్వు బీజీఎం ఇంకా బాగా కొడతావని వచ్చాను" అని నితిన్ అనగానే, "బీజీఎం ఆల్రెడీ అయిపోయింది సార్" అంటూ నవ్వేశాడు జీవీ ప్రకాష్ కుమార్. "మార్చి 7న నువ్వు స్టార్ట్ చేయి... మార్చి 28న మేము క్లోజ్ చేస్తాము. రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ కావాలి. మన మైత్రి శశి గారు ఈ రెండు సినిమాలను రిలీజ్ చేస్తున్నారు కాబట్టి... మార్చి 13న నా పుట్టినరోజు కాబట్టి, ఆరోజు పెద్ద పార్టీ ఇస్తాను. 'కింగ్స్టన్' పార్టీ, రాబిన్ హుడ్ పార్టీ ఆ రోజు ఉంటుంది... ఆల్ ది బెస్ట్" అని చెప్పారు నితిన్.

జీవీ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ "అందరికీ నమస్కారం... ఆయనతో ఒక్క సినిమానే చేశాను. ఒకే ఒక్క మెసేజ్ తో నితిన్, వెంకీ కుడుముల ఇక్కడి దాకా మాకు సపోర్ట్ చేయడానికి వచ్చారు. దానికి నేను థ్యాంక్ ఫుల్ గా ఉంటాను. మమ్మల్ని సపోర్ట్ చేసినందుకు వెంకీ కుడుముల గారికి థాంక్స్. మా మూవీ తో పాటు నేను మ్యూజిక్ అందించిన రాబిన్ హుడ్ మూవీ కూడా ఇదే మంత్ లో రిలీజ్ కాబోతోంది. ఇప్పటిదాకా ఈ సినిమా నుంచి రెండు లవ్ పాటలు రిలీజ్ చేసాము. త్వరలోనే ఒక అదిరిపోయే మాస్ సాంగ్ రిలీజ్ కానుంది. అది నా ఫేవరెట్. నిర్మాత రవిశంకర్ తో 'రాబిన్ హుడ్' మూవీని స్టార్ట్ చేశాను. ఇప్పుడు 'గుడ్ బ్యాడ్ అగ్లీ'కి కూడా పని చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు, ఇక్కడదాకా వచ్చి మమ్మల్ని బ్లెస్ చేసినందుకు థాంక్స్ రవి గారు. మూవీని రిలీజ్ చేయబోతున్న డిస్ట్రిబ్యూటర్లు, గంగ ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డి గారికి థాంక్స్. నేను ఫస్ట్ కరుణాకరన్ సార్ తో ప్రభాస్ నటించిన 'డార్లింగ్' మూవీతో తెలుగు జర్నీ స్టార్ట్ చేశాను. ఆ తర్వాత 'ఉల్లాసంగా ఉత్సాహంగా' లాంటి సినిమాలు కూడా చేశాను. ఆ తర్వాత చాలా గ్యాప్ వచ్చింది. ఇప్పుడు వెంకీ అట్లూరి సినిమా 'వాతి'తో రీస్టార్ట్ చేశాను.. ఈ సినిమాలోని 'మాస్టారు' సాంగ్ తమిళంలో కంటే తెలుగులో పెద్ద హిట్ అయింది. ఐయాం వెరీ గ్రేట్ ఫుల్ టు యు. 'కింగ్స్టన్' మూవీ ఒక బిగ్ డ్రీమ్. నిర్మాతగా ఇది నా ఫస్ట్ మూవీ. 'హ్యారీ పోటర్' లాంటి మల్టీ యూనివర్స్ సినిమాలు చూసినప్పుడు డ్రీమ్ లోకి వెళ్లినట్టుగా అనిపిస్తుంది. అలాంటి సినిమాలను చూసి ఇన్స్పైర్ అయ్యి, ఈ మూవీని తీసాను. కానీ ఏ హాలీవుడ్ మూవీని కాపీ కొట్టలేదు. అలాంటి స్టాండర్డ్స్ ఉన్న విజువల్స్ వండర్ మూవీని తీయాలని అనుకున్నా. 'కింగ్స్టన్' దానికి కేవలం స్టార్టింగ్ పాయింట్. త్వరలో చాలా పార్ట్స్ రాబోతున్నాయి. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ కి ఇదొక డ్రీం ప్రాజెక్ట్. మాతో అసోసియేట్ అయినందుకు, ఈ మూవీని కో-ప్రొడ్యూస్ చేసినందుకు జీ స్టూడియోస్ వాళ్లకు థాంక్స్. కంప్లీట్ యాక్టింగ్ టీం, టెక్నికల్ టీం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అందరికీ థాంక్స్. 'బ్యాచిలర్' తర్వాత దివ్యభారతి, నా కాంబినేషన్ లో వస్తున్న రెండో సినిమా ఇదే. మీ అందరికీ ఈ సినిమా మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ వస్తుందని ఆశిస్తున్నాను. ఇదొక బిగ్ స్క్రీన్ పై చూడాల్సిన సినిమా. ఈ మూవీని మార్చి 7న అందరూ థియేటర్లలో చూడండి. తెలుగులో రిలీజ్ చేయడానికి మాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు" అని చెప్పుకొచ్చారు.

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ "'కింగ్స్టన్' టీజర్ ని జీవీ ప్రకాష్ కుమార్ 7-8 మంత్స్ బ్యాక్ చూపించారు. ఆయన చెప్పిన బడ్జెట్, విజువల్స్ చూసి షాక్ అయ్యాం. ఇప్పుడు ట్రైలర్ చూస్తుంటే ప్రపంచంలో ఇలాంటిది ఎప్పుడూ చూడలేదు కదా అన్నంత మైండ్ బ్లోయింగ్ గా ఉంది. ఇలాంటి అద్భుతమైన మూవీని థియేటర్లలోనే ఎక్స్పీరియన్స్ చేయాలి. సంవత్సరాల తరబడి ఈ మూవీ కోసం ఎంత కష్టపడ్డారో... కరోనా టైం నుంచి బెస్ట్ క్వాలిటీ తీసుకురావడానికి ఈ సినిమాపై పనిచేస్తూనే ఉన్నారు. ఇప్పుడు చూస్తుంటే మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం అందినట్టుగా అనిపిస్తోంది. ఈ మూవీ సూపర్ డూపర్ సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

కోరుకుంటున్నాను. మంచి సినిమాలను సపోర్ట్ చేస్తున్న జీ స్టూడియోస్ కు మరిన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ "బేసిగ్గా జీవీ ఒక గొప్ప జీవి అండి. జనరల్ గా ఒక మ్యూజిక్ డైరెక్టర్ కి కాల్ చేసి ఎక్కడున్నావంటే... బ్రో నేను స్టూడియోలో ఉన్నాను లేదా ఇంట్లో ఉన్నాను అని చెప్తారు. కానీ జీవీకి కాల్ చేస్తే... ఒకసారి బ్రో నేను స్టూడియోలో ఉన్నాను అంటారు. మరోసారి లొకేషన్ లో ఉన్నాను అంటారు. కానీ ఇందులో బ్యూటిఫుల్ థింగ్ ఏంటంటే ఆయన ఎక్కడున్నా సరే కాల్ ఆన్సర్ చేస్తారు. కలిస్తే అక్కడే కంపోజింగ్ కూడా స్టార్ట్ చేస్తారు. ఒక డేలో 24 అవర్స్ ని ఇంత బాగా ప్లాన్ చేసుకున్న మనిషిని నేను ఎప్పుడూ చూడలేదు. జీవీ ప్రకాష్ ను నేను ముందే కలిసి ఉంటే ఈ ఐదేళ్ల గ్యాప్ నాకు వచ్చి ఉండేదే కాదు. జీవీ బ్రో ఒక ఎంత టాలెంటెడ్ హ్యూమన్ బీయింగ్ అంటే... ఆయన మ్యూజిక్ కి నేను బిగ్ ఫ్యాన్. యాక్టింగ్, కెమెరా, లెన్సెస్ మీద కమాండ్ ఉంది. రెండూ కట్ చేస్తే, ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. వెరీ ఫ్యాషనేట్ పర్సన్. 'కింగ్స్టన్' విజువల్స్ చూసినప్పుడు స్టన్నింగ్ గా అనిపించింది. ట్రైలర్ అద్భుతంగా ఉంది. దీని మీద



డైరెక్టర్ వెంకీ అట్లూరి మాట్లాడుతూ "నేను 'లక్కీ భాస్కర్' మూవీ నుంచి స్టార్ట్ చేసినప్పుడు 'కింగ్స్టన్' మూవీ స్టార్ట్ అయింది. ఈ బడ్జెట్ లో ఇంతటి క్వాలిటీ మూవీ రావడం నాకు సర్ప్రైజ్ గా ఉంది. ఒక అద్భుతమైన సీజీ రిలేటెడ్ సినిమాను తెరకెక్కించిన డైరెక్టర్ కమల్ ను మెచ్చుకోవాల్సిందే. నెంబర్స్ చెప్పలేను. కానీ డీసెంట్ బడ్జెట్లో ఈ సినిమా ఇంత క్వాలిటీతో రావడం సర్ప్రైజింగ్ గా ఉంది. నిజంగా సీజీ టీంకి కాంగ్రాట్స్. ప్రొడక్షన్ టీం దినేష్, భవ్య గారికి అందరికీ కంగ్రాచులేషన్స్. నేను దాదాపు ఎనిమిదేళ్ల పాటు స్ట్రగుల్ అయ్యాను ఒక్క ఛాన్స్ కోసం. కానీ నువ్వు ఓ న్యూ డైరెక్టర్ కి లైఫ్ ఇవ్వడం మంచి విశేషం. తెలుగులో హీరోయిన్ దివ్య సినిమాలు చేస్తుందని ఆశిస్తున్నాను. జీవీతో సినిమాలు చేసిన స్టార్స్ అందరూ ఇప్పటికే పెద్ద పెద్ద స్టార్స్ అయిపోయారు. ఇప్పుడు దివ్య, ఇంతకుముందు మమిత బైజు, 'డియర్' నటించిన ఐశ్వర్య ఇటీవల 300 కోట్ల సినిమా చేసింది... ఇలా వీళ్లంతా పెద్ద హీరోయిన్లు అయిపోయారు. శశి సార్ ని ఫస్ట్ టైం కలుస్తున్నాను. మీరు డిస్ట్రిబ్యూషన్ చేసిన సినిమాలు తమిళ్ నుంచి తెలుగు లేదా స్ట్రైట్ తెలుగు కూడా కావచ్చు... క్రికెట్ లో పర్పుల్ బ్యాచ్ అంటారు. అది ఇంకా చాలా రోజులు ఉండాలని బెట్ చేసిన మహేశ్వర్ రెడ్డి గారికి, జి స్టూడియోస్ వాళ్లకి బాగా డబ్బులు రావాలని, వస్తాయని నమ్ముతున్నాను. మార్చి 7న 'కింగ్స్టన్' చూడండి అందరూ. ఈ మూవీతో జీవి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ కి సపరేట్ గా తెలుగులో ఒక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ మూవీతో హీరోగా కూడా ఆయనకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడుతుంది. ఆల్ ది బెస్ట్ 'కింగ్స్టన్' టీంకి" అన్నారు.

మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ "మూడు రోజుల ముందే 'కింగ్స్టన్' మూవీ ట్రైలర్ రిలీజ్ అయింది. మహేశ్వర్ రెడ్డి గారు తీసుకొచ్చిన ట్రైలర్ ని చూసాము. అద్భుతంగా ఉంది. ఈ మూవీని స్క్రీన్ పై చూసి ప్రేక్షకులు అద్భుతంగా ఫీల్ అవుతారని ఆశిస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను థియేటర్లలో చూడాలని, మూవీ కచ్చితంగా పెద్ద హిట్ కావాలని కోరుతున్నాను" అన్నారు.

కోలీవుడ్ ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్ గా, నటుడిగా, నిర్మాతగా రాణిస్తున్న యంగ్ హీరో జీవీ ప్రకాష్ కుమార్. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన తాజాగా "కింగ్స్టన్" మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో 'బ్యాచిలర్' తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జీ స్టూడియోస్ తో పాటు జీవీ ప్రకాష్ కుమార్ తన సొంత బ్యానర్ ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పై ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ సినిమా అంచనాలను అమాంతం పెంచింది.

## ఆస్కార్ 2025లో తళుక్కుమన్న 'ఎం4ఎం' మూవీ హీరోయిన్ జో శర్మ!

'ఎం4ఎం' (Motive for Murder) మూవీ హీరోయిన్ జో శర్మకు అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల వేడుకలో పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఈ అద్భుతమైన వేడుకలో భాగమవ్వడం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాత హాలీవుడ్ పాప్ సింగర్, నటి అరియానా గ్రాండేను దగ్గరగా చూడటం అద్భుతమైన అనుభూతి అని జో శర్మ తన ఆస్కార్ అనుభవాలను వ్యక్తపరిచారు. "ఈ కలర్‌ఫుల్ ఈవెంట్‌ను సమీపంగా వీక్షించడం ఎంతో మధురమైన అనుభూతి" అని జో శర్మ చెప్పుకొచ్చారు. అదేవిధంగా, ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ఎం4ఎం' (Motive for Murder) సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుందని ప్రకటించారు. మోహన్ వడ్లపట్ల దర్శకత్వం వహించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలకు సిద్ధమైంది. భారత్‌తో పాటు అమెరికాలో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రమోషన్‌లో భాగంగా జో శర్మ 40 అమెరికన్ నగరాలను సందర్శించే ప్రచార యాత్ర ప్రారంభించారు. M4M మూవీకి అభిమానుల నుంచి ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు అందించాలని కోరారు.



## "నారి" సినిమా కి 1+1 టికెట్ ఆఫర్

ఈ సినిమా ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.
ఈసందర్భంగా నారి టీమ్ 7 & 8 తేదీల్లో 1+1 ఆఫర్ ప్రకటించింది
మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ★
"నారి" సినిమా నుంచి రిలీజ్ చేస్తున్న కంటెంట్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి..
ప్రముఖ సింగర్ సునీత పాడిన 'హవాయి హవాయి హవాయి' సాంగ్ నిన్న రిలీజ్ ,
ఈ పాటకు గీత రచయిత భాస్కరభట్ల బ్యూటిఫుల్ లిరిక్స్ అందించారు.
ఇటీవల రమణ గోగుల పాడిన 'గుండెలోన ఏదో గట్టి సప్పుడైనదే' పాట యూత్ ఆడియెన్స్ కు బాగా నచ్చింది. మిలియన్స్ వ్యూస్ సాధిస్తూ సూపర్ హిట్ అయ్యింది. ఈ క్రమంలోనే సింగర్ సునీత పాడిన హవాయి హవాయి హవాయి పాట కూడా ఆకట్టుకుంటోంది . యూత్ కి బాగా నచ్చే విధంగా ఈ సాంగ్ ఉండటం విశేషం. స్కూల్ గర్ల్ నిత్యశ్రీ వీడియోతో సంచలనం క్రియేట్ చేసిన నారి సినిమా ఇంకెన్ని అద్భుతాలు క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ నెల 7 & 8 తేదీల్లో నారి సినిమా చూసే కపుల్స్ కోసం టికెట్స్ పై వన్ ప్లస్ వన్ ఆఫర్ ప్రకటించారు. 7వ తేదీన , 8వ తేదీన అన్ని షోస్ కు ఈ ఆఫర్ వర్తించనుంది.అందరూ తమ టికెట్స్ సమీపంలోని థియేటర్లలో మరియు బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు
ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి, ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో 13-20 ఏళ్ల పిల్లలు ప్రమాదంలో ఉన్నారనే విషయాన్నిచెబుతూ దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





## నా కెరీర్ లో గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'లో చేశాను

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో రాబిన్‌హుడ్ విశేషాలు పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా అనిపించింది ?**

-సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. రాబిన్‌హుడ్ చేశాక యాక్టర్ గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. రాబిన్‌హుడ్ చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్ టైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్ కి గుర్తుకు వస్తాయి. క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ పరంగా సినిమా చాలా ఎంటర్టైనింగ్ గా వుంటుంది. దర్శకుడు వెంకీ అద్భుతంగా రాశాడు, తీశాడు. నేను హీరోగా నటించిన పాత రోజులు మళ్ళీ గుర్తుకు వచ్చాయి. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా వుంది.

**రాబిన్‌హుడ్ లో మీకు, నితిన్ గారికి మధ్య కెమిస్ట్రీ ఎలా వుంటుంది ?**

-ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంతకంటే కథ చెప్పకూడదు(నవ్వుతూ) ఈ కాంబినేషన్ లో చాలా అద్భుతంగా వుంటుంది.

-ఇందులో నా టైమింగ్ నితిన్ ఫాలో అవ్వాలి, నితిన్ టైమింగ్ నేను ఫాలో అవ్వాలి. క్యారెక్టర్స్ అలా డిజైన్ చేయబడ్డాయి. మేము ఇద్దరం వెన్నెల కిశోర్ కి దొరక్కూడదు. సినిమా చూసినప్పుడు భలే గమ్మత్తుగా వుంటుంది. ఇలాంటి ఎంటర్ టైనింగ్ సినిమా చేసి చాలా కాలమైయింది. రాబిన్‌హుడ్ ఆడియన్స్ కి మంచి ఫీస్ట్.

-జులాయి దగ్గర నుంచి వందకోట్ల దాటిన కమర్షియల్ సినిమాలు చాలా చేశాను. నితిన్ కి రాబిన్‌హుడ్ సినిమాతో స్టేచర్ మారబోతోంది.

**డైరెక్టర్ వెంకీ కుడుముల గురించి?**

-వెంకీ కుడుముల చాలా బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ మధ్య కాలంలో వన్ అఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ రాబిన్‌హుడ్ లో చేశాను. డైరెక్టర్ వెంకీ స్పెషల్ గా ఈ క్యారెక్టర్ ని నా గురించి రాసుకున్నారు. వర్క్ చేస్తున్నప్పుడే చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. వెంకీ, త్రివిక్రమ్ దగ్గర అసిస్టెంట్ గా చేశారు. ఆయన లక్షణాలు అన్నీ వచ్చాయి. డైలాగ్ లో మంచి పంచ్ వుంటుంది. తను కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

-జులాయి తర్వాత సన్నాఫ్ సత్యమూర్తి, నాన్నకు ప్రేమతో, శ్రీమంతుడు, ఓ బేబీ, ఎఫ్2 చిత్రాల్లో నా పాత్రలని ఎలా అయితే గుర్తుపెట్టుకున్నారో.. రాబిన్‌హుడ్ లో చేసిన క్యారెక్టర్ కూడా నేను గ్యారెంటీగా గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ అవుతుంది.

-నటుడిగా ఈ జీవితం దేవుడు, ప్రేక్షకులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. లేడీస్ టైలర్, ఏప్రిల్ ఒకటి విడుదల, మిస్టర్ పెళ్ళాం,పెళ్లి పుస్తకం, ఆ ఒక్కటీ అడక్కు.. ఇలా ప్రతి సినిమా దేనికదే భిన్నంగా వుంటుంది. డిఫరెంట్ క్యారెక్టర్స్ కనిపిస్తాయి. ఒకే ఏడాది హీరోగా 12 సినిమాలు రిలీజ్ చేసిన రోజులున్నాయి. దాదాపు ఆ సినిమాలన్నీ మనం రిలేట్ చేసుకునే పాత్రలే. అందుకే ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యానని అనుకుంటాను.

-నాటి ప్రధాని పీవీ నరసింహారావు గారు దగ్గర నుంచి ఇప్పటికీ చాలా మంది ప్రేక్షకులు జీవితంలో ఒత్తిడి, నిరాశలో వున్నప్పుడు సరదాగా నవ్వుకోవడానికి, మనసు తేలిక అవడానికి నా సినిమాలు చూస్తుంటామని చెప్పడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఇప్పటికీ దర్శకులు నా కోసం ప్రత్యేకంగా పాత్రలు రాయడం నా అదృష్టం. రాబిన్‌హుడ్ సినిమా చూసినప్పుడు ఆ స్పెషాలిటీ మీరు ఫీలౌతారు.

**రాబిన్‌హుడ్ లో శ్రీలీల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

-శ్రీలీల చాలా మంచి సినిమాలు చేస్తోంది. చాలా మెచ్యూర్ యాక్టర్ గా కనిపించింది. ఇందులో ఆమె బిహేవియర్ నాకు చాలా నచ్చింది. ఇందులో ఫారిన్ నుంచి వచ్చిన తనకి సెక్యూరిటీ ఇచ్చే బాధ్యత మాది. చాలా సరదాగా వుంటుంది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి ?**

-శ్రీమంతుడు సినిమా నుంచి వారితో నాకు మంచి అనుబంధం వుంది. సినిమా అంటే చాలా పాషన్ వున్న నిర్మాతలు. వారితో కలసి పని చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

**కొత్త దర్శకులకు మీతో వర్క్ చేయడం ఎలా వుంటుంది ?**

-నాకు కొత్త పాత అని వుండవు, నిజానికి కొత్త దర్శకులు నాతో వర్క్ చేయడానికి చాలా ఇష్టపడతారు. అందరికంటే ముందు నేనే సెట్స్ లో తెగ అల్లరి చేస్తాను. దీంతో అందరూ చాలా కంఫర్ట్ బుల్ గా ఫీలౌతారు. నాతో వర్క్ చేయడం చాలా ఈజీ.

**కొత్తగా చేస్తున్న సినిమాలు ?**

-చాలా సినిమాలు చేస్తున్నాను. దాదాపు ఏడు సినిమాలు రన్నింగ్ లో వున్నాయి. మొదలు పెట్టాల్సిన సినిమాలు ఓ ఐదు వరకు వుంటాయి.

## మ్యాజికల్ ఎంటర్‌టైనర్ 'టుక్ టుక్' టీజర్ విడుదల

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ " పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సరఫ్రైజెస ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ "టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ " చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది' అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ " థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది. అది చూసి అందరూ షాక్ అవుతారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను. నిహాల్ కోదాటి మాట్లాడుతూ " ఈ సినిమా చాలా అందంగా డిజైన్ చేశాం. ఫస్ట్ హాఫ్ ముగ్గురు యువకుల ఎంటర్‌టైన్ ఉంటే సెకండాఫ్‌లో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది. సాధారణంగా పెద్ద సినిమాల్లో ఫాంటసీ అంశాలు ఉంటాయి. ఈ సినిమాలో ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. మార్చి 21న అందరూ థియేటర్‌లో ఎంటర్‌టైన్ అవ్వొచ్చు. టైమ్‌కు, మనీకి వాల్యూ ఇచ్చే సినిమా ఇది' అన్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756